జాతీయ దినపత్రిక
Postail Licence No. L/KNL/3-52(D) 2018 - 2020
# ఉదయం న్యూస్
ఎడిటర్ : సి. శేఖర్ యం
Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi
సంపుటి :04 సంచిక :160 పేజీలు 8 వెల : 5 గురువారం 02 ఏప్రిల్ 2026






# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం

- సభలో బిల్లు ప్రవేశ పెట్టిన నిత్యానంద రాయ్
- చర్చలో పాల్గొన్న 11 పార్టీల ఎంపిలు
- ఏకగ్రీవంగా ఆమోదించిన సభ
- వైకాపా సభ్యుల వాకౌట్

అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలపడంతో ఈ బిల్లుకు ఆమోదం లభించింది. వైసీపీ మినహా మిగిలిన పార్టీలు బిల్లుకు మద్దతు తెలిపాయి. అమరావతి బిల్లుపై చర్చలో 11 పార్టీలకు చెందిన 18 మంది ఎంపీలు పాల్గొన్నారు.


2లో..

25 వేల కుటుంబాలను దత్తత తీసుకునేందుకు అదానీ సిద్ధంగా ఉన్నారు. నెల్లూరుకు నౌకాశ్రయాలు ఉన్నాయి. ఎయిర్‌పోర్ట్ కూడా వస్తుంది. ఇక్కడి అభివృద్ధిని ఎవ్వరూ ఆపలేరు. జువ్వలదిన్నె మీద అవాస్తవాలు ప్రచారం చేస్తున్నారు. ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఇప్పించే బాధ్యత నాది. రేషన్ బియ్యం రీసైక్లింగ్ చేస్తే ఊరుకోను" అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. "




# అమరావతిని ఎవరూ టచ్ చేయలేరు

**స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఓ కీలక మైలురాయన్నారు. అమరావతి ఇక అజేయం.. అజరామరం అని అన్నారు సీఎం. రాజధానిని విశ్వనగరంగా తీర్చిదిద్ది ప్రపంచ పటంలో నిలుపుతామని స్పష్టం చేశారు. సహకరించిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధాని నరేంద్ర మోదీకి, హోం మంత్రి అమిత్ షాకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. లోక్‌సభలో బిల్లుకు మద్దతు పలికిన అన్ని పార్టీలకు ఆంధప్రదేశ్ ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేస్తూ సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.**

## అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

## రాజధానిపై ఉన్న సందిగ్ధతకు ఇక తెరపడినట్లే

### ఎక్స్ వేదికగా సిఎం చంద్రబాబు హర్షం

అమరావతి:చట్టబద్ధత బిల్లును లోక్‌సభలో ప్రవేశపెట్టడం ఒక చరిత్ర అని సీఎం చంద్రబాబు అన్నారు. నెల్లూరు జిల్లా వింజమూరు ప్రజా వేదిక సభలో మాట్లాడారు. రాబోయే రోజుల్లో అమరావతిని ఎవరూ టచ్ చేయలేరని, ఏపీకి ఏకైక రాజధానిగా ఉంటుందని పేర్కొన్నారు. స్వర్ణాంధ్రకు ఆరు సూత్రాలతో ముందుకెళు_న్నట్లు చెప్పారు."ఐదేళ్లు అరాచక, విధ్వంస పాలన సాగింది. వైకాపాది మూడు ముక్కలాట, మూడు రాజధానులు నినాదం. అమరావతి మీద దుష్ప్రచారం చేశారు. అమరావతికి చట్టబద్ధత కోసం తీర్మానం చేసేందుకు ప్రత్యేకంగా అసెంబ్లీ సమావేశం పెడితే జగన్ రాలేదు. ప్రజల ఆమోదం పొందిన రాజధాని విషయంలో ఇంత కక్ష పెట్టుకోవడాన్ని ఏమనాలి? ఇక అలాంటప్పుడు ఆ పార్టీ ఎందుకు? ఇలాంటి నేతల వల్ల ఎవరికి ఉపయోగం? ఎవరు ఏం చేసినా భవిష్యత్తులో రాజధాని అమరావతిని అంగుళం

కూడా కదపలేరు. గోదావరి పుష్కరాల కంటే ముందే పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరం జలాలు ఉదయగిరికి కూడా వస్తాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచేందుకు పీ4 తీసుకొచ్చాం.




2లో..

## చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం

ఉచిత విద్యుత్‌తో తీరనున్న కష్టాలు

ఎక్స్ వేదికగా పవన్ కళ్యాణ్ పోస్ట్


2లో..

## చేనేతరంగానికి ఉచిత విద్యుత్

ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత


2లో..

## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్

అబద్ధాలు, అడ్డగోలు సంపాదన బాబు నైజం

రాష్ట్రానికి రాజధాని అన్నది ఎక్కడా లేదు

కేంద్రానికి మాత్రమే రాజధాని అవసరం

మావిగన్ అంటూ కొత్త ఆలోచన ప్రకటించిన జగన్

గత వారం శాసనసభలో అమరావతిపై ప్రవేశపెట్టిన తీర్మానం కేవలం ప్రజలను పక్కదోవ పట్టించే ప్రయత్నమని జగన్ విమర్శించారు. అసలు రాజ్యాంగంలో రాష్ట్రానికి 'రాజధాని' అనే పదమే లేదని, కేవలం దేశానికి మాత్రమే రాజధాని ఉంటుందని స్వయంగా మంత్రి పార్థసారథి చెప్పిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.


2లో..

# అమరావతికి చట్టబద్ధత ఐదుకోట్ల ఆంధ్రుల విజయం

చంద్రబాబు దూరదృష్టి వల్లనే సాకారం

విషం చిమ్ముతున్న వారికి ప్రజలే గుణపాఠం చెబుతారు

అమరావతికి సహకరించిన మోడీ, అమిత్ షాలకు ధన్యవాదాలు

ఎక్స్ వేదికగా డిప్యూటి సిఎం పవన్ ట్వీట్



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లుకు లోక్ సభ ఆమోదం తెలపడంతో ఏపీ ప్రజలందరూ సంతోషంగా ఉన్నారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర ప్రజలంతా గర్వించే క్షణాలివని ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఈ చట్టబద్ధతతో అమరావతి శాశ్వత రాజధానిగా నిలుస్తుందని.. లోక్ సభలో ఈ బిల్లుకు మద్దతు తెలిపిన పార్టీలు, ఎంపీలకు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ ట్వీట్ చేశారు. అమరావతికి చట్టబద్ధత లభించడాన్ని జీర్ణించుకోలేక విషం చిమ్ముతున్న వారికి రాబోయే రోజుల్లో ప్రజలు బలమైన గుణపాఠం నేర్పిస్తారని మండిపడ్డారు. రాజధాని అమరావతికి తోడ్పాటును అందిస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షాకు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు తన అపార అనుభవంతో.. అమరావతి ప్రజారాజధానిగా, భావితరాల అభివృద్ధికి కేంద్రంగా నిలుస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. 'లోక్ సభలో అమరావతి బిల్లు ఆమోదం పొందిన ఈ చారిత్రక సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లోని ఐదు కోట్ల మంది పౌరులకు నా హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నా. ఈరోజు ఆంధప్రదేశ్ చరిత్రలో ఒక కీలక మలుపుగా నిలుస్తుంది. అమరావతిని ఏపీ ఏకైక, శాశ్వత రాజధానిగా ప్రకటిస్తూ అమరావతి బిల్లు ఆమోదం పొందడం ప్రజా సంకల్పం, స్థైర్యం, ఆశయాలకు ప్రతిబింబంగా నిలుస్తోంది. రాజధానికి 33,000 ఎకరాలకు పైగా భూమిని అప్పగించి సాటిలేని త్యాగం చేసిన అమరావతి ప్రాంత రైతాంగానికి నా ప్రగాఢ కృతజ్ఞతలు తెలియజేస్తున్నా. వారి చేసిన త్యాగం తరతరాలపాటు గుర్తుండిపోతుందని అన్నారు. అమరావతి నిర్మాణానికి పునాది వేసి అచంచలమైన నిబద్ధత కలిగిన సీఎం చంద్రబాబు దూరదృష్టితో కూడిన నాయకత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. ఈ కలను సాకారం చేయడంలో నిరంతర మద్దతు అందించిన ప్రధాని మోదీ, ఎన్డీయే ప్రభుత్వానికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. గత ప్రభుత్వపు తిరోగమన, ఏకపక్ష నిర్ణయాల వల్ల తలెత్తిన సవాళ్ల సమయంలో రాష్ట్ర ప్రజలు అద్భుతమైన ధైర్యాన్ని ప్రదర్శించారు. తమ ఆశయాలకు అనుగుణంగా స్థిరమైన ఎన్డీయే ప్రభుత్వాన్ని ఎన్నుకోవడం ద్వారా ప్రగతి, స్థిరత్వానికి అనుగుణమైన భవిష్యత్తును ఎంచుకున్నారు. పార్లమెంటు ఈ బిల్లును ఆమోదించడంతో ఆంధప్రదేశ్ ప్రజల్లోనే కాకుండా పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారుల్లో బలమైన నూతన విశ్వాసం చిగురించింది. 'స్వర్ణ ఆంధ్ర-2047' కలను సాకారం చేయడంలో అమరావతి కీలకపాత్ర పోషిస్తుందని, అలాగే ప్రధాని మోదీ 'వికసిత్ భారత్- 2047' లక్ష్యానికి గణనీయమైన తోడ్పాటును

అందిస్తుందని దృఢంగా విశ్వసిస్తున్నా' అంటూ పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

# నేటి నుంచి భూభారతి అమలు

ఐదు మండలాల్లో ప్రయోగాత్మకం

అధికారులతో సమీక్షించిన మంత్రి పొంగులేటి



హైదరాబాద్: తెలంగాణలో భూ వివాదాలకు ప్రభుత్వం చెక్ పెట్టనుంది . ఏప్రిల్ 2 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా భూభారతి సేవలు అమలు చేయనుంది. ప్రయోగాత్మకంగా 5 మండలాల్లో పోర్టల్ ప్రారంభం కానుంది. ఖమ్మం జిల్లా కూసుమంచి, భద్రాద్రి జిల్లా అశ్వరావుపేట, రంగారెడ్డి జిల్లా ఆమన్ గల్, సంగారెడ్డి జిల్లా వట్ పల్లి,నారాయణపేట జిల్లా కోస్గి మండలాల్లో భూభారతి అమలు సేవలు ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పోర్టల్ ప్రారంభంపై బుధవారం అధికారులతో మంత్రి పొంగలేటి శ్రీనివాస్ రెడ్డి రివ్యూ నిర్వహించారు . ఈ సందర్భంగా భూభారతితో భూవివాదాలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ ఐదు మండలాల్లో వచ్చే ఫలితాలను బట్టి అవసరమైన మార్పులు చేసి, రెండో దశలో రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తామని చెప్పారు. ఎన్నికల హామీ మేరకు భూభారతి చట్టాన్ని తెచ్చామని, వ్యవసాయ భూముల క్రయవిక్రయాల సమయంలో సర్వే మ్యాపును జతపరిచే నిబంధనను కూడా అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ఐదు మండలాల్లో ప్రతీ సర్వే నంబర్‌కు ఆధార్ తరహాలోనే భూధార్ నంబర్‌ను కేటాయించనున్నట్లు మంత్రి పొంగులేటి తెలిపారు. ఇప్పటికే నక్ష లేని ఐదు గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేసి, భూధార్ ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఒక్క క్లిక్‌తో రైతుల భూములకు సంబంధించిన పూర్తి సమాచారం లభించేలా పోర్టల్‌ను రూపొందించామని, ఆధార్‌తో అనుసంధానమైన మొబైల్ నంబర్ ద్వారా లాగిన్ అయ్యి వివరాలు పొందవచ్చని చెప్పారు. ధరణిలో 36 మాడ్యూల్స్ ఉండగా.. వాటి గందరగోళానికి చెక్?పెడుతూ భూభారతిలో అన్నింటినీ ఒకే చాప్టర్ కిందకు తీసుకువచ్చినట్లు స్పష్టం చేశారు.

# రేషన్ కార్డుల తొలగింపు దుర్మార్గపు చర్య

5లక్షలు ఇచ్చామని చెప్పి 15లక్షలు తొలగించే కుట్ర

ప్రభుత్వ తీఈరుపై మండిపడ్డ జాగృతి అధ్యక్షురాలు కవిత



హైదరాబాద్:రాష్ట్రంలో పేదలను రేవంత్ రెడ్డి సర్కార్ వేధిస్తోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. రేషన్ కార్డుల విషయంలో పేదలకు అన్యాయం చేస్తోందని ఆరోపించారు. రేషన్ కార్డుల ఏరివేత అనే దుర్మార్గపు చర్యలను వెంటనే రాష్ట్ర ప్రభుత్వం నిలిపివేయాలని కవిత డిమాండ్ చేశారు. ఈ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వంపై కవిత సీరియస్ అయ్యారు. పేదలకు అన్యాయం చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని ఆగ్రహించారు. గత ప్రభుత్వం రేషన్ కార్డులు ఇవ్వలేదని చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్.. ఇప్పుడు అందుకు విరుద్ధంగా వ్యవహరిస్తోందని కవిత విమర్శించారు. 5 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకుంటూ.. మరోవైపు 15 లక్షల కార్డులు తొలగించే ప్రయత్నం జరుగుతోందని సంచలన ఆరోపణలు చేశారు. ఐటీ రిటర్న్స్ ఫైల్ చేయడం, ప్రైవేట్ ఉద్యోగాలు చేయడం వంటి కారణాలతో కార్డులు తీసేయడం అన్యాయమని ఆవేదన వ్యక్తం చేశారు. పేదలకు ఉపయోగపడే రేషన్ కార్డుల విషయంలో ఇలాంటి చర్యలు మానుకోవాలని హితవుపలికారు. కొండగట్టు చలువ పందిళ్ల ప్రమాదంపైనా కవిత స్పందించారు. పనుల్లో తీవ్ర నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. కొండగట్టు అంజన్న ఆలయంలో చలువ పందిళ్లు కూలి 15 మంది గాయపడడంపై విచారం వ్యక్తం చేశారు. హనుమాన్ చిన్న జయంతి వేడుకల కోసం నాసిరకం పందిళ్లు వేయడంతోనే ప్రమాదం జరిగిందని కవిత ఆరోపించారు. ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లే ఉత్సవాల సమయంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని ఆగ్రహించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు.

# చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా ప్రభుత్వం నిర్ణయం



అమరావతి:ఆంధ్రప్రదేశ్‌లో చేనేత రంగానికి ఊతమిచ్చే దిశగా కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. చేనేత కార్మికులకు ఉచిత విద్యుత్ పథకాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. ఈ పథకం ద్వారా చిన్న చేనేత కుటుంబాలకు ఉపశమనం కలిగించడమే లక్ష్యమని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎక్స్ వేదికగా వెల్లడించారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని నిపుణులు చెబుతున్నారు. పవన్ కళ్యాణ్ తన సందేశంలో గతాన్ని కూడా గుర్తు చేసుకున్నారు. 2017లో నేతన్నలు తమ సమస్యలు వివరించినప్పుడు తనకు తీవ్రంగా బాధ కలిగిందని తెలిపారు. అప్పటినుంచే చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు. వారంలో ఒక రోజు చేనేత వస్త్రాలు ధరించాలని ఇచ్చిన పిలుపు యువతలో మంచి స్పందన తెచ్చిందని పేర్కొన్నారు. అలాగే నివార్ తుపాను సమయంలో వెంకటగిరి ప్రాంతంలో చేనేత మగ్గాలకు జరిగిన నష్టాన్ని ప్రత్యక్షంగా చూసి బాధపడ్డానని, అప్పుడు ఇచ్చిన భరోసాను నెరవేర్చే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని తెలిపారు. గత 21 నెలల కాలంలో కూటమి ప్రభుత్వం అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతోందని పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు. ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ది పొందబోతున్న ప్రతి చేనేత కుటుంబానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## చేనేతరంగానికి ఉచిత విద్యుత్

**ఇంటింటా కరపత్రాలు పంచిన మంత్రి అనిత**



అనకాపల్లి:పాయకరావుపేట నియోజకవర్గంలో హోం మంత్రి అనిత పర్యటించారు. ఈరోజు(బుధవారం) ఉదయం నక్కపల్లి చేరుకున్న మంత్రికి మహిళలు ఘన స్వాగతం పలికారు. అనంతరం నక్కపల్లిలో ఇంటింటికి వెళ్లి పెన్షన్లను పంపిణీ చేశారు. నేతన్న జీవితాల్లో సరికొత్త వెలుగులంటూ కరపత్రాలు పంచుతూ ఇంటింటికి వెళ్లి ప్రచారం చేశారు. చేనేత మగ్గాలకు 200 యూనిట్లు కరెంట్ ఉచితంగా అందిస్తున్నామంటూ చేనేత కార్మికులకు తెలియజేశారు. నక్కపల్లిలో చేనేత కార్మికులతో మాట్లాడిన హోంమంత్రి.. వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. చేనేత కార్మికురాలితో కలిసి హోంమంత్రి అనిత మగ్గం నేశారు. ఆ కార్మికురాలి వద్ద చీరను కొనుగోలు చేశారు. కరెంట్ బిల్లు భారాన్ని తగ్గించి చేనేత కార్మికులకు మెరుగైన ఆదాయం కల్పించడమే తమ లక్ష్యమని మంత్రి స్పష్టం చేశారు. అనంతరం బోదుగలం సమీపంలోని ఆర్ అండ్ ఆర్ కాలనీలో గృహాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో హోం మంత్రి అనిత పాల్గొన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తోందని మంత్రి అనిత పేర్కొన్నారు. ఇవాళ్టి నుంచి అమలులోకి వచ్చిన ఉచిత విద్యుత్ పథకం చేనేత రంగానికి బలాన్నిస్తుందని ఆమె అభిప్రాయపడ్డారు. ఈ పథకం కింద ప్రతి మగ్గానికి నెలకు 200 యూనిట్లు, మర మగ్గానికి 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 93 వేల చేనేత మగ్గాలు, 11,488 పవర్ లూమ్ యూనిట్లు ఈ పథకం ద్వారా లబ్ది పొందనున్నట్లు వెల్లడించారు. ఉత్పత్తి వ్యయం తగ్గి, చేనేత కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరట కలగనుందని చెబుతున్నారు. లోకేశ్ పాదయాత్రలో వారి బాధలు గుర్తించారని చేనేత రంగానికి అండగా నిలవాలని నిర్ణయించుకున్నానని, చేనేత బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరించానని చెప్పారు.

## ఐదుకోట్ల ఆంధ్రులు గర్వించే రోజు

**అమరావతికి లోక్‌సభ ఆమోదంపై లోకేశ్ ట్వీట్**

అమరావతి: రాజధాని అమరావతి ప్రాంతంలో సంబరాలు అంబరాన్ని అంటాయి. అమరావతే ఆంధ్రప్రదేశ్ రాజధాని అంటూ లోక్ సభ ఆమోదం తెలపడంతో సందడి మొదలైంది. వైసీపీ మినహా సభలోని అన్ని పార్టీలు రాజధానిగా అమరావతికే ఓటేశాయి. ఈ సందర్భంగా ఎక్స్ వేదికగా ఏపీ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. ఐదు కోట్ల ఆంధ్రులు గర్వించే చరిత్రాత్మక రోజు ఇదంటూ సంతోషం వ్యక్తం చేశారు. 'నా రాష్ట్రం ఆంధ్రప్రదేశ్- నా రాజధాని అమరావతి అని ఐదు కోట్ల ఆంధ్రులు గర్వంగా నినదించే చరిత్రాత్మకమైన రోజుకు దేశ పార్లమెంట్ వేదిక కావడం చాలా సంతోషంగా ఉంది. ఒకే రాష్ట్రం- ఒకే రాజధాని నినాదంతో అభివృద్ధి వికేంద్రీకరణ విధానంతో రాజధానిగా అమరావతిని నిర్ణయిస్తూ ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ చేసిన ఏకగ్రీవ తీర్మానానికి చట్టబద్ధత కల్పించే అమరావతి బిల్లు పార్లమెంట్‌లో ప్రవేశపెట్టి, ఆమోదించడం కోట్లాది ప్రజలు గర్వించదగ్గ సందర్భం. అమరావతి, కేంద్ర ప్రభుత్వానికి మద్దతుగా నిలిచిన పార్టీలకు కృతజ్ఞతలు. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష. అమరావతి విజయం.. ఆంధ్రప్రదేశ్ ప్రజల విజయం. ఇది రైతుల త్యాగాలకు దక్కిన దైవ ఆశీస్సులు. శాంతియుత పోరాటానికి దక్కిన ఫలితం. కోట్లాది ప్రజల కోరికను గౌరవించిన కేంద్రం ఆంధ్రుల ఆత్మగౌరవ రాజధానిగా చరిత్ర-సంస్కృతికి ఆలవాలమైన అమరావతిని నిలిపింది. జై ఆంధ్రప్రదేశ్.. జయహో అమరావతి..' అంటూ మంత్రి లోకేశ్ ట్వీట్ చేశారు. ఏపీ రాజధాని అమరావతికి లోక్ సభ ఆమోదం తెలపడంతో ఢిల్లీకి మంత్రి లోకేశ్ వెళ్లనున్నారు. ఇవాళ రాత్రికి ఆయన దేశ రాజధానికి బయలుదేరనున్నారు. బిల్లుకు సహకరించిన ఎంపీలు, కేంద్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలపనున్నారు. గురువారం నాడు రాజ్యసభలో బిల్లుపై చర్చ సమయంలో ఢిల్లీలోనే ఉండనున్నారు.

# అమరావతి బిల్లుకు లోక్‌సభ ఆమోదం



న్యూఢిల్లీ: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపింది. ఏపీ పునర్విభజన చట్ట సవరణ పేరుతో కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి నిత్యానందరాయ్ లోక్‌సభలో ఈ బిల్లును ప్రవేశపెట్టారు. అనంతరం సుమారు రెండు గంటలపాటు దీనిపై చర్చ జరిగింది. తెదేపా, భాజపా, జనసేన, కాంగ్రెస్, వైకాపా, సమాజ్‌వాదీ సహా పలు పార్టీల ఎంపీలు చర్చలో పాల్గొన్నారు. అనంతరం బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ స్థానంలో ఉన్న తెన్నేటి కృష్ణప్రసాద్ ప్రకటించారు. ఈ బిల్లు గురువారం రాజ్యసభ ముందుకు రానుంది. లోక్‌సభలో ఆమోదం పొందిన అనంతరం ఈ బిల్లు రాజ్యసభకు వచ్చినట్లు సెక్రటరీ జనరల్ ప్రకటించారు. గురువారం కేంద్ర మంత్రి నిత్యానంద రాయ్ దీన్ని రాజ్యసభలో ప్రవేశపెట్టనున్నారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచి మొదలు దాదాపు గంటసేపు బిల్లుపై చర్చ జరిగే అవకాశం ఉంది. చర్చ తర్వాత అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభ ఆమోదం తెలిపినట్లు స్పీకర్ ప్రకటించారు. అమరావతి రైతుల త్యాగం అపారమైందని పలువురు ఎంపిలు అన్నారు. లోక్‌సభలో ఎంపీ మాట్లాడుతూ.. రైతుల త్యాగం ప్రపంచ చరిత్రలో నిలిచిపోతుందని తెలిపారు. రైతు భూమి కేవలం ఆస్తి కాదని, అది వారి జీవితంతో సమానమన్నారు. తండ్రికి బిడ్డతో ఉండే అనుబంధం ఎలా ఉంటుందో రైతుకు భూమితో బంధం ఉంటుందని వివరించారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణం కోసం, భావితరాల భవిష్యత్తు కోసం రైతులు తమ వ్యక్తిగత ప్రయోజనాలను పక్కన పెట్టి సుమారు 33 వేల ఎకరాల భూమిని రాజధాని నిర్మాణానికి స్వచ్ఛందంగా ఇచ్చారన్నారు. ఈ త్యాగం చరిత్రలో చిరస్థాయిగా నిలుస్తుంది తెలిపారు. వైసీపీ నేతలు అమరావతిని తక్కువ చేసి మాట్లాడారని మండిపడ్డారు. అమరావతి అంశంపై పార్లమెంట్‌లో చర్చ జరుగుతున్న సమయంలో వైసీపీ సభ్యులు వాక్అవుట్ చేయడం దురదృష్టకరమన్నారు. ఇది రాష్ట్ర ప్రజల భావోద్వేగాలను అవమానించినట్లే పలువురు ఎంపిలు తెలిపారు.

# దోచుకోవడానికే అమరావతి ప్లాన్



అమరావతి: చంద్రబాబు లాంటి వ్యక్తి రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటం ఏపీ ప్రజలు చేసుకున్న దురదృష్టమని మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వ్యాఖ్యానించారు. అమరావతి పేరుతో దోపిడీకి రంగం సిద్ధం చేశారని మండిపడ్డారు. అబద్దాలు, అడ్డగోలు సంపాదన చంద్రబాబుకు తెలిసిన విద్య అని అన్నారు. చంద్రబాబుకు నిజాయితీ, చిత్తశుద్ధి లేవని, ఆయన దృష్టిలో పరిపాలన అంటే కేవలం అవినీతి, దోపిడీ మాత్రమేనని జగన్ దుయ్యబట్టారు. ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుపై జగన్ నిప్పులు చెరిగారు. కేంద్ర ప్రభుత్వం కూడా రాజధాని అనేది రాష్ట్రాల ఇష్టమని హైకోర్టులో అఫిడవిట్ దాఖలు చేసిందని, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్ వంటి రాష్ట్రాలు తమ రాజధానులను తామే నిర్ణయించుకున్నాయని తెలిపారు. అలాంటప్పుడు చంద్రబాబు ప్రభుత్వం ఈ తీర్మానాల పేరుతో ఎందుకు డ్రామాలు ఆడుతోందని జగన్ ప్రశ్నించారు. అమరావతి నిర్మాణ వ్యయంపై జగన్ పలు ఆసక్తికరమైన ప్రశ్నలు సంధించారు. గతంలో 50 వేల ఎకరాల్లో మౌలిక సదుపాయాలకు లక్ష కోట్లు అవుతుందని చెప్పిన చంద్రబాబు, ఇప్పుడు అదనంగా మరో 50 వేల ఎకరాలు ఎందుకు అడుగుతున్నారని నిలదీశారు. చదరపు అడుగుకు రూ. 11 వేల నుండి రూ. 14 వేల వరకు ఖర్చు అవుతుందని చెప్పడం వెనుక భారీ కుంభకోణం దాగి ఉందని ఆయన ఆరోపించారు. ఏ స్కాములు లేకపోతే అంత ఖర్చు ఎందుకు అవుతుంది? అభివృద్ధికి అవసరమైన రెండు లక్షల కోట్లు ఎక్కడి నుండి వస్తాయి? ఈ ప్రాజెక్ట్ ఎన్నేళ్లకు పూర్తవుతుందని ఆయన ప్రశ్నించారు. ఐదున్నర గంటల పాటు జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో ఇలాంటి కీలక ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా, కేవలం తనను , వైసీపీని దూషించడానికే సభను వాడుకున్నారని జగన్ మండిపడ్డారు. ఒకవైపు అసెంబ్లీని పిలిచిన ప్రభుత్వం, అదే చట్టసభలో భాగమైన కౌన్సిల్‌ను ఎందుకు పిలవలేదని ప్రశ్నించారు. కౌన్సిల్‌లో చంద్రబాబు అవినీతిని సభ్యులు కడిగిపారేస్తారనే భయంతోనే బాబు ఈ నిర్ణయం తీసుకున్నారని ఎద్దేవా చేశారు. భవిష్యత్తులో ఎవరూ రాజధానిని మార్చకుండా చట్టం తెస్తామన్న చంద్రబాబు వ్యాఖ్యలపై జగన్ స్పందిస్తూ.. అసెంబ్లీలో చట్టసవరణలు చేసే అధికారం సభకు ఉంటుందన్న విషయం బాబుకు తెలియదా అని ప్రశ్నించారు. తన అవినీతిని కప్పిపుచ్చుకోవడానికి, ప్రజల్లో సానుభూతి పొందడానికే చంద్రబాబు ఇటువంటి విన్యాసాలు చేస్తున్నారని, ఆయన అసలు రంగు ప్రజలందరికీ తెలుసని జగన్ స్పష్టం చేశారు. అమరావతి విషయంలో చంద్రబాబు ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును తప్పుబడుతూ జగన్ చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

మాజీ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి మాత్రం రాజధాని అమరావతిపై మరోసారి అక్కసు వెళ్లగక్కారు. పార్లమెంట్‌లో రాజధాని అమరావతిపై కీలక చర్చ జరిగే సమయంలో తాడేపల్లి ప్యాలెస్‌లో వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. మావిగన్ ప్లాన్-బి అంటూ ఏపీ రాజధానిపై మరోసారి జగన్ గందరగోళ ప్రకటన చేశారు. ఏపీ కోసం ప్రాక్టికల్‌గా ఆలోచించే వారికి మాత్రమే తాను చెప్పేది అర్థమవుతుందని అన్నారు. ప్లాన్-బి ప్రకారం విజయవాడ, మచిలీపట్నం, గుంటూరు ప్రాంతాలను కలిపి రాజధాని చేయాలని జగన్ అన్నారు. దీనికి మావిగన్ అని పేరు పెట్టాలన్నారు. అమరావతికి పెట్టే రూ.2 లక్షల కోట్లలో 10 శాతం పెడితే మావిగన్ భవిష్యత్తులో మంచి నగరం అవుతుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ తీరును తప్పుపట్టారు వైసీపీ అధినేత. రాష్ట్ర రాజధాని అనేది పూర్తిగా ఆయా రాష్ట్ర ప్రభుత్వాల పరిధిలోని అంశమని చెప్పుకొచ్చారు.

# మంగళ్‌హాట్ గోదాముపై దాడి

**హోటళ్లకు చచ్చిన మేకల మాంసం**

**కుళ్లిన పది టన్నుల మాంసం స్వాధీనం**

హైదరాబాద్: హైదరాబాద్ నగరంలో ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్న మరో కల్తీ మాంసం ముఠా గుట్టును పోలీసులు రట్టు చేశారు. మంగళ్‌హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రెండు గోదాములపై మెరుపు దాడులు నిర్వహించి సుమారు 10 టన్నుల కుళ్లిన మాంసాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గోల్కొండ టాస్క్‌ఫోర్స్, హెచ్-ఫాస్ట్, జీహెచ్ఎంసీ అధికారులు సంయుక్తంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు మంగళ్‌హాట్‌లోని గోదాములపై దాడులు నిర్వహించగా, నిల్వ ఉంచిన భారీ మొత్తంలో ఈ కుళ్లిన మాంసం బయటపడింది. ఈ దందా వెనుక అఫ్రోజ్ అనే వ్యక్తి కీలలక సూత్రదారిగా వ్యవహరిస్తున్నట్టు పోలీసులు గుర్తించారు. నిందితుడు జమ్ముకశ్మీర్, మహారాష్ట్ర, ఉత్తర్‌ప్రదేశ్ వంటి రాష్ట్రాల నుంచి చనిపోయిన మేకలను తక్కువ ధరకు తెప్పించి, ఇక్కడ నిల్వచేస్తున్నట్లు విచారణలో తేలింది. ఈ కుళ్లిన మాంసాన్ని నగరంలోని వివిధ హోటళ్లు, బిర్యానీ సెంటర్లకు సరఫరా చేస్తున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో ప్రధాన నిందితుడు అఫ్రోజ్‌తో పాటు మొత్తం నలుగురిని అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. ఈ ఘటనలో సదరు గోదాములను సీజ్ చేసిన అధికారులు.. నమూనాలను పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద కేసులు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. ఇటీవల నగరంలో

వరుసగా బయటపడుతున్న ఇలాంటి కల్తీ దందాల పట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బయట ఆహారం తినేటప్పుడు, మాంసం కొనుగోలు చేసేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు.

## అమరావతిపై చర్చలో కిషన్ రెడ్డి వ్యాఖ్యలు

న్యూఢిల్లీ: ఏపీ అమరావతి చట్టబద్ధత బిల్లుపై చర్చ సందర్భంగా లోక్ సభలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. 1969 తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమాకారులను కాంగ్రెస్ కాల్చిచంపిందని వ్యాఖ్యానించారు. చివరి దశ ఉద్యమంలో కూడా 1200 మంది ఆత్మబలిదానాలతో తెలంగాణ వచ్చిందన్నారు. కాంగ్రెస్ మెడలు వంచి తెలంగాణ ప్రజలు రాష్ట్రాన్ని సాధించుకున్నారన్న కిషన్ రెడ్డి.. సుదీర్ఘ పోరాటంతో తెలంగాణ కల సాకారమైందన్నారు. అయితే గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ రాష్ట్రాన్ని అప్పులకుప్ప చేశారని ఆరోపించారు. ఏపీలో ఏడు ఎయిర్ పోర్టులు ఉంటే.. తెలంగాణలో ఒక్కటే ఎయిర్ పోర్టు ఉందన్నారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ వ్యవహార శైలితోనే తెలంగాణకు ఎయిర్ పోర్టులు రాలేదన్నారు. ఇప్పటికైనా తెలుగు రాష్ట్రాలు కలిసి అభివృద్ధిలో ముందుకెళ్లాలని సూచించారు. అన్నదమ్ముల్లాగా అభివృద్ధిలో ముందుకు సాగాలన్నారు. మోడీ అందిస్తున్న చేయత వల్ల తెలంగాణలో రైలు, రోడ్ల నిర్మాణాలు వేగంగా సాగుతున్నాయని అన్నారు. కిషన్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ ఎంపీలు అభ్యంతర తెలిపారు. కిషన్ రెడ్డి తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం సహకరించాలన్నారు. విభజన హామీలను కేంద్రం నెరవేర్చాలన్నారు. బీజేపీ ఇచ్చిన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలన్నారు. అంతకు ముందు మాట్లాడిన పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ తెలంగాణకు కేంద్రం బకాయిలు చెల్లించాలనన్నారు. ఏపీ చేపట్టిన బనకచర్లతో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరుగుతోందన్నారు. తెలంగాణకు రావాల్సిన 200 టీఎంసీల నీళ్లు ఏపీ డైవర్ట్ చేస్తుందని ఆరోపించారు. బనకచర్లతో వందలాది ఎకరాలు నీట మునుగుతదన్నారు. తెలంగాణ కష్టాల మీద ప్రధాని మోదీ దృష్టిపెట్టాలన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్‌పోర్టు మంజూరు చేయాలని పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ అన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు కోసం రిక్వెస్ట్ చేశామన్నారు. పెద్దపల్లి జిల్లాకు ఎయిర్ పోర్టు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పెద్దపల్లి జిల్లా అంతర్గాంలో గ్రీన్ ఫీల్డ్ ఎయిర్‌పోర్టు ఏర్పాటుకు అంతర్గాం మండల కేంద్రంలో ఎయిర్‌పోర్టు నిర్మాణం

కోసం 591 ఎకరాల ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందని ప్రభుత్వానికి ఇప్పటికే నివేదిక అందిన విషయం తెలిసిందే. ఈ క్రమంలో అక్కడ ఎయిర్ పోర్టు నిర్మాణం సాధ్యమవుతుందా అనే విషయమై ప్రీ ఫిజిబులిటీ స్టడీ చేసేందుకు రూ.40.53 లక్షల ఫీజును ఎయిర్? పోర్టు అథారిటీ ఆఫ్ ఇండియాకు చెల్లిస్తూ రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ ఛీఫ్? సెక్రటరీ వికాస్? రాజ్ గతేడాదిలో ఉత్తర్వులు జారీ చేశారు.

## అమరావతి బిల్లును స్వాగతించిన మంత్రి పొన్నం

**తెలంగాణ హామీలు అమలు చేయాలని డిమాండ్**

హైదరాబాద్: ఏపీ రాజధాని అమరావతికి చట్టబద్ధత బిల్లు.. లోక్‌సభలో ఆమోదం పొందడాన్ని తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ స్వాగతించారు. ఏపీ ప్రజలకు అభినందనలు తెలిపారు. రాజధాని నిర్మాణం ద్వారా ఎపి పురోగమించాలని ఆకాంక్షించారు. తెలంగాణకు ఇచ్చిన విభజన హామీలను కూడా వెంటనే అమలు చేయాలని కేంద్రానికి డిమాండ్ చేశారు. రాష్ట్రానికి ఇచ్చిన హామీల అమలులో కేంద్రం వివక్ష చూపుతోందని, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. బయ్యారం ఉక్కు పరిశ్రమ, కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, ఐఐఎం వంటి హామీలను ఇప్పటికీ నెరవేర్చలేదు. వెనుకబడిన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక నిధులు, పారిశ్రామిక ప్రోత్సాహకాలు వంటి అంశాల్లో కూడా కేంద్రం మాట తప్పింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షలను గౌరవిస్తూ విభజన చట్టంలో పొందుపరిచిన అన్ని హామీలను కేంద్ర ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు.

# అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక

అమరావతి: లోక్‌సభలో అమరావతి చట్టబద్ధత బిల్లు ఆమోదం పొందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పందించారు. అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు తెరపడిందన్నారు. లోక్‌సభలో బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా పేర్కొన్నారు. స్వర్ణాంధ్ర నిర్మాణంలో ఇది ఒక కీలక మైలురాయని సోషల్ మీడియా ఎక్స్‌లో సీఎం పోస్ట్ చేశారు. ప్రజా రాజధాని అమరావతి ఆంధ్రుల ఆత్మగౌరవానికి ప్రతీక అని సీఎం అన్నారు. ఈరోజు లోక్‌సభలో అమరావతికి చట్టబద్ధత కల్పించే బిల్లు ఆమోదం పొందడం ఆంధ్రులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నట్లు తెలిపారు. గత పాలనలో ఎదురైన చీకట్లు తొలగిపోయి, అమరావతి భవిష్యత్తుపై ఉన్న సందిగ్ధతకు శాశ్వతంగా తెరపడిందని సీఎం పేర్కొన్నారు. రైతుల త్యాగానికి, ప్రజల ఆకాంక్షలకు దక్కిన గౌరవం ఇదన్నారు.

## నా జీవితంలో చంద్రబాబు లాంటి మనిషిని చూడలే

నెల్లూరు:నా జీవితంలో వైసీపీ లాంటి పార్టీని, జగన్ లాంటి వ్యక్తిని చూడలేదు' అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. మూడు రాజధానుల పేరుతో రాష్ట్రాన్ని విధ్వంసం చేసి ఆనందించారని మండిపడ్డారు. అమరావతి తీర్మానం రోజున వైసీపీ సభ్యులు అసెంబ్లీకి రాలేదన్నారు. అమరావతి ఏకైక ప్రజా రాజధాని అని... ఇక ఇంచు కూడా ఎవ్వరూ కదిలించలేరని స్పష్టం చేశారు. సిఎం

వింజమూరులో సిఎం పర్యటించారు. వింజమూరులో నిర్వహించిన 'పేదల సేవలో' కార్యక్రమంలో సీఎం పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వైసీపీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. 'అమరావతికి చట్టబద్ధత తీర్మానంపై లోక్‌సభలో చర్చ జరుగుతోందని... ఆమోదం పొంది గురువారంరాజ్యసభకు వెళుతుందని సీఎం తెలిపారు. ఒకటో తేదీ వస్తే పేదలే గుర్తొస్తారని.. దేశంలో ఎక్కడా ఇవ్వని విధంగా ఫించన్లు పంపిణీ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. 63 లక్షల మందికి ఫించన్లు ఇస్తున్నామన్నారు. ఫించన్లను మొక్కుబడిగా ఇవ్వడం లేదని... గౌరవంగా ఇంటి వద్దే ఇచ్చే కార్యక్రమం చేపట్టామని చెప్పారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఫించన్లు, తల్లికి వందనం ఇచ్చామని తెలిపారు. స్త్రీశక్తి సూపర్ సక్సెస్ అయిందని.. ఆడబిడ్డలు దర్జాగా ఎక్కడికి వెళ్లాలంటే అక్కడికి వెళుతున్నారని తెలిపారు. 'మా ఆడబిడ్డల కోసం దీపం కింద ఉచితంగా గ్యాస్ సిలిండర్లు ఇచ్చాం. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. పీఎంజీ కనెక్షన్ తీసుకున్నా.. ఏడాదికి రూ.2,465లు సబ్సిడీ ఇస్తాం' అని ముఖ్యమంత్రి వెల్లడించారు. ఏడాదిలో వెలిగొండ ప్రాజెక్ట్ పూర్తి చేసి ఉదయగిరికి కూడా నీరిస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. 'నాపై కోపంతో పోలవరం ప్రాజెక్టను గోదావరిలో కలిపేశారు. గోదావరి పుష్కరాల లోపు పోలవరం పూర్తి చేస్తాం. శ్రీశైలం, పోలవరంతో ఉదయగిరి ప్రాంతానికి నీటి కొరత ఉండదు' అని అన్నారు. పేదల జీవన ప్రమాణాలు పెరగడం లేదని.. అందుకే ఖ4 ప్రవేశపెట్టామని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.

## చంద్రబాబు కృషి వల్లనే అమరావతి సాకారం

అమరావతి:ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి కృషి వల్లే రాజధాని అమరావతి చట్టబద్ధత బిల్లుకు లోక్‌సభలో ఆమోదం పొందిందని మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పి.నారాయణ వెల్లడించారు. అమరావతి రైతుల తరఫున సీఎం చంద్రబాబుకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. ఈ బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందినందుకు ప్రధాని మోదీకి సైతం ధన్యవాదాలు తెలియజేశారు. బుధవారం రాజధాని బిల్లు లోక్‌సభలో ఆమోదం పొందింది. ఈ నేపథ్యంతో అమరావతిలో మంత్రి నారాయణ మాట్లాడుతూ.. అమరావతిపై పోరాడి విజయం సాధించిన రైతులకు అభినందనలు తెలిపారు. అమరావతికి అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి ఈ సందర్భంగా పేరు పేరునా మంత్రి నారాయణ ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్ర రాజధానిగా అమరావతి అజేయం.. ఇకపై ఎవ్వరూ ఒక్క ఇంచు కూడా అమరావతిని కదల్చలేరని ధీమా వ్యక్తం చేశారు. అమరావతితో పాటు అన్ని ప్రాంతాల అభివృద్ధికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఈ సందర్భంగా మంత్రి నారాయణ స్పష్టం చేశారు. గత వైసీపీ ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని లేకుండా ఐదేళ్లపాటు మూడు ముక్కలాట ఆడిందంటూ దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత అమరావతిని రాష్ట్ర రాజధానిగా శాసనసభలో బిల్లు ఆమోదించి కేంద్రానికి పంపిందని గుర్తు చేశారు. గత ఐదేళ్లలో వైసీపీ

ప్రభుత్వం ఒక ఉద్యోగం కూడా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఇప్పటి వరకు 14 వేల ఉద్యోగాలు ఇచ్చిందని మంత్రి ఆనం వివరించారు. కూటమి ప్రభుత్వం అధికారంలో కొలువుదీరిన తర్వాత ప్రతి నెల ఒకటో తేదీన క్రమం తప్పకుండా పెన్షన్ పంపిణీ చేస్తోందని చెప్పారు. దేశంలో ఎక్కడా లేని విధంగా పెన్షన్ లబ్దిదారులకు నెలకు రూ.4 వేల చొప్పున నగదు అందిస్తున్నామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందన్నారు.

వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ దొంగ నాటకాలను గుర్తించి.. తగిన బుద్ధి చెప్పాలని ప్రజలకు మంత్రి కొల్లు రవీంద్ర సూచించారు. లోక్‌సభలో రాజధాని అమరావతి బిల్లు ఆమోదం పొందిన నేపథ్యంలో బుధవారం మచిలీపట్నంలో మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ.. ఏపీ రాజధానిగా అమరావతిని రాష్ట్ర ప్రజలంతా ఆమోదించారన్నారు. 33 వేల ఎకరాల భూములను రైతులు ముందుకు వచ్చి స్వచ్ఛందంగా ఇచ్చారని తెలిపారు. ఆనాడు జగన్ అసెంబ్లీ సాక్షిగా అమరావతికి మేము అనుకూలమని ప్రకటించారని గుర్తు చేశారు. ప్రధాని మోదీ అమరావతి నిర్మాణానికి శంకుస్థాపన చేశారని కొల్లు రవీంద్ర తెలిపారు. ఆ తర్వాత వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత వైఎస్ జగన్ చాలా ఘోరాలు, పాపాలు చేశారని వివరించారు. భూములు ఇచ్చిన రైతులు, మహిళలపై లాఠీఛార్జి చేయించారన్నారు. వారిపై అక్రమంగా కేసులు సైతం పెట్టించి జైలుకు పంపించారని చెప్పారు. చివరకు ఆ ప్రాంతంలో పరదాలు కట్టుకుని జగన్ వెళ్లే పరిస్థితి వచ్చిందన్నారు. న్యాయస్థానం టూ దేవస్థానం అని మహిళలు చేపట్టిన పాదయాత్రకు ప్రజల నుంచి మంచి స్పందన వచ్చిందని గుర్తు చేశారు. ఐదేళ్లలో అడుగు పని కూడా చేయకుండా జగన్.. అమరావతిని చంపేందుకు ఎన్నో కుట్రలు చేశారని ఎక్సైజ్ శాఖ మంత్రి మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత అద్భుతమైన అమరావతి ఆవిష్కృతమవుతుందని మంత్రి కొల్లు రవీంద్ర విశ్వాసం వ్యక్తం చేశారు. ఏపీ రాజధానిగా అమరావతి శాశ్వతంగా ఉండేలా కట్టుదిట్టమైన చట్టం అవుతుందన్నారు. అసెంబ్లీలో తీర్మానం చేసి ఇప్పుడు పార్లమెంట్‌లో ఆమోదం పొందుతుందని చెప్పారు. వైసీపీ నేతలు చేస్తున్న కుట్రలు, వారు చేసే వ్యాఖ్యలు దుర్మార్గంగా ఉన్నాయని మంత్రి రవీంద్ర తెలిపారు. అసెంబ్లీకి వచ్చి చర్చలో పాల్గొని అభ్యంతరాలు ఎందుకు చెప్పలేదని వైసీపీ అధినేత వైఎస్ జగన్‌ను మంత్రి కొల్లు రవీంద్ర సూటిగా ప్రశ్నించారు. మళ్లీ నేడు అమరావతిపై విషం చిమ్మేందుకు వైఎస్ జగన్ యత్నించారని విమర్శించారు. ఐదేళ్ల పాటు గడ్డి పీకాడా?.. ఇప్పుడు ఎలా ప్రశ్నిస్తారంటూ వైఎస్ జగన్‌పై ఆయన నిప్పులు చెరిగారు.

## పెండేకల్ గ్రామం నందు చలివేంద్రం ప్రారంభం

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని గల పెండేకల్ గ్రామంలో అధికారులు,ప్రజా ప్రతినిధులు చలివేంద్రాన్ని బుధవారం రోజున ఏర్పాటు చేశారు. ఈ చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ లీలావతి, ఎంపీటీసీ పెద్ద రంగన్న లు ప్రారంభించారు. వేసవికాలం కావడంతో ప్రజల దాహార్తి తీర్చడానికి చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేశారు. అదేవిధంగా రోడ్డుపై వెళ్లే వాహనదారులకు తాగునీటి సమస్య ఉండకూడదనే ఉద్దేశంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ డెవలప్మెంట్ ఆఫీసర్ గోపాల్,మాజీ సర్పంచ్ బర్మా వీరేష్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్.టి.ఆర్ బరోసా పింఛన్ పంపిణీ

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**



ఎన్.టి.ఆర్ బరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో , పోరుమామిళ్ళ మండలం, పోరుమామిళ్ళ పంచాయతీ 5 వ వార్డు ఉద్దికట్ట నందు సచివాలయ సిబ్బందితో కలిసి నిర్వహించే ఈ పింఛన్ పంపిణీ కార్యక్రమంలో ఐజజదీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి గారు పాల్గొన్నారు, ఈ కార్యక్రమం లో ఓబుళాపురం రాజశేఖర్, నియోజకవర్గ యువనాయకులు చెరుకూరి రవికుమార్, మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, మాజీ రంగసముద్రం సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్యా,చిన్న వెంకటసుబ్బయ్య, చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, ,రహమతుల్లా మొగల్, అరవ శ్రీనివాసరెడ్డి, బిజి వేముల చంద్ర, మాచుపల్లి కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాళ్లపల్లి గిరి, గాజులపల్లి రవి,కోడూరు లక్ష్మీనారాయణ, రామయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, ప్రసాదు, గులాం గౌస్, పీరా, కమల్ భాష, చాంద్ బాషా, మొగల్ జిలాని, మొగల్ పెద్ద రసూల్,ంజూ షరీఫ్, సుబ్బారాయుడు యాదవ్,తుపాకుల ప్రసాద్,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,మహేష్,ఉప్పత్తి సుబ్బారెడ్డి,అన్డుడురు వెంకతసుబ్బారెడ్డి,కోటపాటి పెంచాలయ్యా,దేవినేని వెంకతసుబ్బారెడ్డి, క్రిష్ణ ,షేక్ రఫీ, నాయబ్,రఫీ, అన్నపురెడ్డి వెంకటసుబ్బయ్య, ఆఫీజ్, గాజుల వెంకటసుబ్బయ్య, బాలచంద్ర, పుల్లయ్య, నగిరి రమణయ్య, రాజేష్ , సాయికుమార్ , సుధాకర్, వలి,ధర్మవరపు సుబ్బయ్య, గోవిందాయపల్లి బాలు, చెన్నకేశవ నాయుడు, అనిల్,గోపాల్,సందీప్ పగిడి,కోనేటి కేశవ, ప్రభు, మొగల్ జిలాని,బొజ్జ చిన్నబాబు,చిన్నప్ప, కలవకూరి సురేంద్ర,పెద్దఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## సి బెళగల్ లో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం

.

**ఉదయం ప్రతినిధి సి. బెళగల్ ఏప్రిల్ 1.**





మండలంలో పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహాభియాన్ కార్యక్రమం బుధవారం స్థానిక బ్రహ్మంగారి గుడి దగ్గర సి.బెళగల్ మండలబీజేపీ పార్టీ నూతన అధ్యక్షుడు సోమన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడి ంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ పార్టీ నాయకులు కోడుమూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే మాజీ టీటీడీ పాలక మండలి సభ్యులు పరిగెల మురళీకృష్ణ హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడిన పరిగెల మురళీకృష్ణ పార్టీ కార్యకర్తలకు మార్గదర్శనం చేస్తూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలు మరియు పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారుగ్రామ స్థాయి నుంచి పార్టీని బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త పాత్ర అత్యంత కీలకమని ఆయన తెలిపారు.పార్టీ అభివృద్ధి కోసం నిబద్ధతతో పనిచేసే ప్రతి కార్యకర్త భవిష్యత్తులో ఒక నాయకుడిగా ఎదగాలని ఆకాంక్షించారువైసీపీ పార్టీ నీ వీడి బీజేపీ పార్టీ లోకి జాయిన్ అయిన బెళగల్ వాసులు పార్టీ కండువకప్పి పార్టీలోకి ఆహ్వానించిన మాజీ ఎమ్మెల్యే మురళీకృష్ణ . ఈ కార్యక్రమంలో రాష్ట్ర వాల్మీకి కారురేషన్ డైరెక్టర్ మురళి నాయుడుబీజేపీ పార్టీ ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు
ఉల్చాల లక్ష్మణ్ నాయుడు ఓబీసీ మోర్చా జిల్లా కోశాధికారి పులికొండ ఓబీసీ మోర్చా సి.బెళగల్ మండల అధ్యక్షులు సోముడు మాజీ మండల కన్వీనర్ చిన్న దేవన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త శ్రీవాస్ ఆచారి అలాగే ముసన్న మోహన్ తిప్పన్న నాయుడు సోమశేఖర్ నాగేష్ తదితర మండల స్థాయి సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఒంటిమిట్టలో శ్రీ కోదండ స్వామి వారి లోక కళ్యాణ మహోత్సవానికి ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి బద్వేల్ ఇన్చార్జ్ గారు స్వాగతం

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల**

ఈరోజు ఒంటిమిట్ట శ్రీ కోదండరామ స్వామి వారి బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగే లోక కల్యాణ మహోత్సవానికి, రాష్ట్ర ప్రభుత్వం తరపున పట్టువస్త్రాలు సమర్పించేందుకు విచ్చేస్తున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి కడప గడ్డపై హార్థిక స్వాగతం సుస్వాగతం!అంగరంగ వైభవంగా జరిగే సీతారాముల వారి దివ్య కల్యాణ మహోత్సవం, రాష్ట్ర ప్రజలందరికీ సుఖశాంతులను ప్రసాదించాలని ఆకాంక్షిస్తున్నాను. ఆ రామయ్య ఆశీస్సులతో మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోవాలని మనసారా కోరుకుంటున్నాను. ఒంటిమిట్టలో జరిగే బ్రహ్మోత్సవాల భాగంగా లోక కళ్యాణం పాల్గొనందుకు వచ్చే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ఘన స్వాగతం పలుకుతూ ఒంటిమిట్టకు ఈ వైభవం రాడానికి కారణమైన ముఖ్యమంత్రి గారికి ఎంతో రుణపడి ఉన్నట్లు ఆయన తెలిపారు కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే విజయమ్మ గారు నియోజకవర్గ ఇన్చార్జి రితేష్ రెడ్డి గారు ముఖ్య టిడిపి నాయకులు ప్రజలు పాల్గొన్నారు

# 4 లేబర్ కోడ్ లను రద్దు చేయాలి

**29 కార్మిక చట్టాలను అమలు చేయాలి**

**కళ్ళకు గంతలు కట్టి నిరసన - ఎఐటియుసి**

**ఉదయం న్యూస్ పాడేరు**




:అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఎఐటియుసి జిల్లా సమితి ఆధ్వర్యంలో కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపు మేరకు ఏప్రిల్ 1 న బ్లాక్ డే పాటించాలని నల్లని రిబ్బన్లు కళ్ళకు కట్టుకొని పాడేరు ఐటిడిఎ వద్ద నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి అమర్,జల్లి రాజుబాబు లు పాల్గొని మాట్లాడుతూ నేటి నుండి 4 లేబర్ కోడ్ లను అమలు లోకి తేవటాన్ని నిరసిస్తూ ఈ రోజు బ్లాక్ డే గా పాటించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్య వేదిక పిలుపునివ్వడం జరిగిందని. 4 లేబర్ కోడ్ లు అయిన వేతన కోడ్ 2019,పారిశ్రామిక సంబంధాల కోడ్2020,సామాజిక భద్రత కోడ్ 2020,వృత్తి భద్రత,ఆరోగ్య పరిస్థితి కోడ్ 2020 లను తీసుకురావటం లో పెద్దఎత్తున కార్మికులకు నష్టం వాటిల్లుతుందని, కార్మిక హక్కులు కాలరయబడతాయని 8 గంటల పనిదినం పోయి 12 గంటలకు పెంచబోతున్నారని అలానే సమ్మె హక్కు కోల్పోతుందని మరియు యూనియన్ ఏర్పాటుకు నిబంధనలు పెద్దఎత్తున పెంచటం వంటి అనేక విధానాలును ఉద్దేశించి కేంద్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12 న దేశవ్యాప్త సమ్మె నిర్వహించినప్పటికీ నేటికి కేంద్ర ప్రభుత్వం కార్మిక సంఘాలతో భేటీ కాకుండా నిరంకుశంగా వ్యవహరిస్తుందని అన్నారు. గతం లో ఉన్న 29 కార్మిక చట్టాలను అమలు చేయాలని డిమాండ్ చేస్తున్న ఎటువంటి స్పందన కేంద్రం నుండి లేదని మండిపడ్డారు. నరేంద్ర మోడీ, అమీత్ షా లు కేవలం కార్పొరేట్ వ్యక్తులకు దేశ లో ఉన్న శ్రమశక్తిని దారపోయటానికి చూస్తుంది తప్ప దేశ సంపద సృష్టి కర్తల అయిన కార్మికులు పట్ల ఆలోచన చేయటం లేదని అన్నారు. 4 లేబర్ కోడ్ లు రద్దు అయ్యేవరకు 29 చట్టాలు అమలు కొరకు దేశం లో కార్మిక వర్గం బీజేపీ పై పెద్దఎత్తున పోరాటాలు కు సంసిద్ధం అవుతాయని అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా కార్యదర్శి రాంబాబు ఉపాధ్యక్షులు కృష్ణ, శివశంకర్, లక్ష్మయ్య,సత్తిబాబు లు తో పాటుగా కార్మిక సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గ్రామాల అభివృద్ధి కూటమి ప్రభుత్వంతోనే సాధ్యం

**47 లక్షల నిధులతో సిసి రోడ్డు, డ్రైనేజీలను ప్రారంభించిన ఎమ్మెల్యే.**

**లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్యామ్ బాబు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



గ్రామాల అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని పత్తికొండ శాసనసభ్యులు కేఈ శాంబాబు తెలియజేశారు. ముక్కెళ్ల గ్రామానికి విచ్చేసిన ఎమ్మెల్యే కే. ఈ శ్యాంబాబుకు సర్పంచ్ సుజాత, సర్పంచ్ గౌరవ సలహాదారులు రామచంద్ర బాణా సంచాలు పేలుస్తూ శాలువాను కప్పి పూలమాలలు వేసి ఘనంగా స్వాగతం పలికారు. బుధవారం రోజున మండల పరిధిలోని గల ముక్కెళ్ల గ్రామం నందు 47 లక్షల రూపాయల నిధులతో నిర్మించినటువంటి సిసి రోడ్డు, డ్రైనేజీలను ఆయన ప్రారంభించారు. అనంతరం గ్రామంలో గల మస్తానయ్య దర్గా వద్ద పత్తికొండ శాసనసభ్యులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం గ్రామంలో లబ్ధిదారి అయిన గుడుంపాటి లక్ష్మీదేవి కు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఆయన పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కొరకు కేంద్ర సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు,డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ లు ఎంతో కృషి చేస్తున్నారని ఆయన తెలియజేశారు. గ్రామ స్వరాజ్యం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తోనే సాధ్యమవుతుందని ఆయన తెలియజేశారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నిటిని నెరవేర్చిన ఘనత కూటమి ప్రభుత్వానికి చెందుతుందని ఆయన ప్రజలకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఉమ్మడి జిల్లాల గ్రంథాలయ సంస్థ చైర్మన్ తుగ్గలి నాగేంద్ర,మాజీ జడ్పీ చైర్మన్ బత్తిన వెంకటరాముడు,మారెళ్ళ సొసైటీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి,రాష్ట్ర గిరిజన సలహా మండలి సభ్యులు వెంకటపతి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు, శ్రీనివాసులు గౌడ్, బాలన్న,మిద్దె వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మునెప్ప,డీలర్ వీర రాఘవులు,బాలు,జంగం చంద్ర,లక్ష్మణ స్వామి,గుడంపాటి రంగస్వామి,ఉప్పరి శ్రీను, గోరంట్ల వెంకీ,గిరి తదితర తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా రూరల్ సీఏ పులిశేఖర్ గౌడ్,తుగ్గలి ఎస్సై నరేష్ లు తమ పోలీస్ సిబ్బందితో కలిసి పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఈ దోపిడీకి "కళ్లెమెప్పుడు?

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు**

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు మాట్లాడుతూ మరో రెండున్నర నెలల్లో కొత్త విద్యాసంవత్సరం ప్రారంభం కానుంది. ఈ నేపథ్యంలో ఫీజులు ఎలా ఉంటాయన్న ఆందోళన విద్యార్థుల తల్లిదండ్రుల్లో మొదలైంది. ఇప్పటికే ప్రయివేటు, కార్పొరేట్ స్కూల్స్‌లో ఫీజులు పెంచుతున్న సంకేతాలు యాజమాన్యాల నుంచి తల్లిదండ్రులకు అందాయి.. పరిస్థితులు ఎలా ఉన్నా యాజమాన్యాలు ఏడాదికోసారి 20 నుంచి 30 శాతం ఫీజులు పెంచేస్తున్నాయి. నియంత్రించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయి.. ఫీజుల భారం లేకుండా చేస్తామని గత సర్కార్ కమిటీల పేరిట సాగదీసింది. ప్రస్తుత ప్రభుత్వం గద్దెనెక్కి రెండేండ్లు దాటినా ఫీజుల దోపిడీని అరికట్టలేక పోయింది. ఇది వచ్చే విద్యాసంవత్సరానికైనా అమల్లోకి వస్తుందా అన్నది సంశయంగానే ఉంది. దీనిపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వానిదే..
రాష్ట్రంలో విద్యా సంవత్సరం అంటే ఫీజుల దోపిడీ అన్నట్టుగా మారింది. ఇంజినీరింగ్ విద్యకు అత్యధిక వార్షిక ట్యూషన్ ఫీజు రూ.1.83 లక్షలు. అదే పాఠశాల విషయానికి వస్తే కార్పొరేట్ స్కూళ్లలో రూ.5 లక్షలు, పటాన్‌చెరు ప్రాంతానికి చెందిన ఓ పాఠ శాల కొద్దిరోజుల క్రితం పాఠ్యపుస్తకాల ధరలను రూ.18 వేలకు పెంచింది. అలాగే పేరొందిన ప్రముఖ విద్యా సంస్థలు ఆరో తరగతి ఫీజును అమాంతం 30 వేల రూపాయలు అదనంగా పెంచాయి. దీన్ని సాకుగా చూపెడుతూ కొన్ని యాజమాన్యాలు 'మా దగ్గర ఫీజు తక్కువగా ఉంది. బయట చూడండి మీకే తెలుస్తుంది, అంటూ ఏదో తక్కువ చేస్తున్నట్టు నటిస్తూ అందినకాడికి దండుకుంటు న్నాయి. ఇలాగైతే సామాన్యుల పిల్లలకు విద్య అందేనా,ఈ దోపిడీకి కళ్లెమెప్పుడు? ఈ ప్రశ్నే తల్లిదండ్రుల గుండెలో ఇప్పుడు ఒక ఆందోళనగా ఉంటోంది. ఇంత బహిరంగంగా ఫీజుల్ని పెంచుతుంటే, ప్రభుత్వ పెద్దల కట్టడి చేసే చర్యలు మాటలకే పరిమితం బాధాకరం..జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ డాక్టర్. వడ్డేపల్లి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు.

## ముస్లింలకు ఇచ్చిన ఏ వాగ్దానాన్ని కాంగ్రెస్ సర్కార్ నెరవేర్చడం లేదు: మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**



హరీష్ రావు మాట్లాడుతూ కేటాయించిన బడ్జెట్లో సగం కూడా ఖర్చు చేయడం లేదుకెసిఆర్ పాలనలో ముస్లింలా సంక్షేమానికి పెద్దపీట. ముస్లింలకు చిన్న చూపు చూస్తున్న రేవంత్ సర్కార్ ముస్లింలకు అండగా బిఆర్ఎస్మాజీ మంత్రి,ఎమ్మెల్యే హరీష్ రావు. అసెంబ్లీలో ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ సర్కార్ ను నిలదీసిన సందర్భంగా హరీష్ రావు ను కలసి కృతజ్ఞతలు తెలిపిన సిద్దిపేట ముస్లిం మైనార్టీ లు. కాంగ్రెస్ సర్కార్ ముస్లిం మైనార్టీలకు ఇచ్చిన ఏ ఒక్క వాగ్దానాన్ని నెరవేర్చడం లేదని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు మండిపడ్డారు. అసెంబ్లీలో ముస్లిం మైనార్టీల కోసం కాంగ్రెస్ సర్కార్ ను నిలదీసిన ఎమ్మెల్యే హరీష్ రావును పట్టణానికి చెందిన ముస్లిం నాయకులతోపాటు మత పెద్దలు కలిసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ. ముస్లిం మైనారిటీల సంక్షేమానికి 4 వేల కోట్లు బడ్జెట్లో పెడతామని చెప్పిన రేవంత్ రెడ్డి సర్కార్ కేవలం 3500 కోట్లు మాత్రమే బడ్జెట్లో పెట్టిందన్నారు. ఇందులో కూడా 1600 కోట్లు మాత్రమే సంక్షేమానికి ఖర్చు చేసిందన్నారు. అదే కెసిఆర్ పాలనలో ముస్లింల సంక్షేమానికి కేటాయించిన బడ్జెట్ ను అత్యధికంగా ఖర్చు చేయడం జరిగిందని గుర్తు చేశారు. రేవంత్ రెడ్డి పాలనలో ఉర్దూ అకాడమీలో పనిచేసే 130 మందికి తొమ్మిది నెలల నుంచి జీతాలు ఇవ్వడం లేదని ఆరోపించారు. అలాగే ఇమామ్, మౌజాన్లకు 12 వేల జీతభత్యాలు ఇస్తామని నేటికీ ఇవ్వడం లేదన్నారు. ముస్లింలను రేవంత్ సర్కార్ చిన్నచూపు చూస్తుందన్నారు . దేశంలో ఏ రాష్ట్రంలో జరగని విధంగా బిఆర్ఎస్ పాలనలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ముస్లింల సంక్షేమానికి పెద్ద పీటవేశారన్నారు. కెసిఆర్ ప్రవేశపెట్టిన టిమ్రిస్ పాఠశాలల్లో 1,20,000 మంది విద్యార్థులు చదువుకునేవారు కానీ కాంగ్రెస్ సర్కార్ వచ్చాక 30,000 మంది విద్యార్థులు తగ్గిపోయారన్నారు. ముస్లింల సంక్షేమానికి చిన్న చూపు చూస్తే బిఆర్ఎస్ చూసుకుంటూ ఊరుకోదని హెచ్చరించారు. బిఆర్ఎస్ ముస్లింలకు అండగా నిలుస్తుంది

## శ్రీ అవధూత కాశినాయన మండలం సర్వసభ్య సమావేశం సర్పంచుల సన్మాన కార్యక్రమం ??

**ఉదయం ప్రతినిధి పోరుమామిళ్ల ( ఎస్ ఏ కాసు నాయన )**



శ్రీ అవధూత కాశినాయన మండల సర్వసభ్య సమావేశం ఈ రోజు నరసాపురంలో ఘనంగా నిర్వహించబడింది. సర్పంచ్ ల పదవీకాలం త్వరలో ముగియబోతున్న సందర్భముగా మండలాధ్యక్షురాలు శ్రీమతి నల్లేరు పోలమ్మ గారి ఆధ్వర్యంలో మండలమునకు సంబంధించిన సర్పంచులను ఘనంగా సన్మానించడం జరిగినది.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బద్వేల్ నియోజకవర్గ ¯ూ=జూ అదనపు సమన్వయకర్త శ్రీ నల్లేరు విశ్వనాథ రెడ్డి గారు హాజరై సర్పంచులకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో మండల ఉపాధ్యక్షులు శ్రీ దీ. భాస్కర్ రెడ్డి గారు, శ్రీ ఖ. వెంకటసుబ్బయ్య ఆచారి గారు, మండల అభివృద్ధి అధికారి శ్రీ ఉపేంద్ర రెడ్డి గారు, మండల పీుజ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, నాయకులు, మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొనడం జరిగినది

# ఇంటి వద్దకే చంద్రన్న పెన్షన్ పేదలకు వరం:-

పరపతి సంఘము బ్యాంకు అధ్యక్షులు వెంకటపతి రాజు

కౌతాళం, ఉదయం న్యూస్ :



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న చంద్రన్న పెన్షన్ పథకం పేదలకు నిజమైన వరంగా మారిందని సహకార సంఘం అధ్యక్షులు వెంకటపతి రాజు అన్నారు. కౌతాళంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని లబ్ధిదారులకు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వృద్ధులు, వికలాంగులు మరియు ఇతర అర్హులైన వారికి ప్రభుత్వం అందిస్తున్న ఆర్థిక సహాయం వారి జీవనోపాధికి ఎంతో దోహదపడుతోందని తెలిపారు. ప్రభుత్వం సంక్షేమ పథకాల ద్వారా పేదల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు రాజనందు, మండల ఉపాధ్యక్షులు కురువ వీరేష్, గిరి ముకన్న, అధికారులు పాల్గొన్నారు.

# శరవేగంగా డ్రైనేజీ పనులు

డ్రైనేజ్ సమస్య తీర్చిన ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ చెన్న బసప్ప మరియు కౌతాళం మాజీ టౌన్ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్

కౌతాళం ఉదయం న్యూస్ ::



మండల కేంద్రమైన కౌతాళంలో అత్తర్ వీధి మరియు ఉప్పారు వీధి నందు గత కొద్ది సంవత్సరాలుగా డ్రైనేజ్ సమస్యతో బాధపడుతున్నారు. గ్రామస్తులు సమస్యను ఉరుకుంద ఈరన్న మాజీ ట్రస్ట్ చైర్మన్ చెన్న బసప్ప దృష్టికి తీసుకొని రావడంతో వెంటనే స్పందించి 15 లక్షల రూపాయలతో కెనరా బ్యాంక్ నుండి వంక వరకు డ్రైనేజ్ వేపించి శాశ్వతంగా సమస్యను తీర్చారు. దీంతో స్థానికులు హర్షం వ్యక్తం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కౌతాళం మాజీ అధ్యక్షులు కాశీ విశ్వనాథ్ గ మంజునాథ సిద్దు భీమయ్య పుగి నాగప్ప డింగి రఘురాం పింజారి బాబు మరియు కాలనీవాసులు పాల్గొన్నారు

# ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న డీసీసీబీ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి

బద్వేలు ఉదయం ప్రతినిధి



బద్వేలు నియోజకవర్గం, పోరుమామిళ్ళ మండలం, పోరుమామిళ్ళ పంచాయతీ 5వ వార్డు ఉద్దికట్టలో నిర్వహించిన ఎన్.టి.ఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో డిసిసి బ్యాంక్ చైర్మన్ మంచూరి సూర్యనారాయణ రెడ్డి సచివాలయ సిబ్బందితో కలిసి లబ్ధిదారులకు పింఛన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి జరుగుతోందని తెలిపారు. వృద్ధులు, వికలాంగులు ఇబ్బందులు పడకుండా వారి ఇంటి వద్దకే సేవలు అందించడం కూటమి ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకులు ఓబుళాపురం రాజశేఖర్, యువనాయకులు చెరుకూరి రవికుమార్, పోరుమామిళ్ళ మండల టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు భైరవ ప్రసాద్,మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చెరుకూరి చెంద్రాయుడు, మాజీ రంగసముద్రం సర్పంచ్ నడిపి వెంకట సుబ్బయ్యా,చిన్న వెంకటసుబ్బయ్య, చంద్రగిరి ప్రహ్లాద రెడ్డి, కల్లూరు దుగ్గిరెడ్డి, ,రహమతుల్లా మొగల్, అరవ శ్రీనివాసరెడ్డి, బిజి వేముల చంద్ర, మాచుపల్లి కృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి, రమేష్ రెడ్డి, రాళ్లపల్లి గిరి, గాజులపల్లి రవి,కోడూరు లక్ష్మీనారాయణ, రామయ్య, నరసయ్య, వెంకటసుబ్బయ్య, ప్రసాదు, గులాం గౌస్, పీరా, కమల్ భాష, చాంద్ బాషా, మొగల్ జిలాని, మొగల్ పెద్ద రసూల్,ఇంజా షరీఫ్, సుబ్బారాయుడు యాదవ్,తుపాకుల ప్రసాద్,గురుప్రసాద్ రెడ్డి,నవీన్ కుమార్ రెడ్డి,మహేష్,ఉప్పత్తి సుబ్బారెడ్డి,అన్నుడురు వెంకతసుబ్బారెడ్డి,కోటపాటి పెంచాలయ్యా,దేవినేని వెంకతసుబ్బారెడ్డి, క్రిష్ణ ,షేక్ రఫీ, నాయబ్,రఫీ, అన్నపురెడ్డి వెంకటసుబ్బయ్య, ఆఫీజ్, గాజుల వెంకటసుబ్బయ్య, బాలచంద్ర, పుల్లయ్య, నగిరి రమణయ్య, రాజేష్ , సాయికుమార్ , సుధాకర్, వలి,ధర్మవరపు సుబ్బయ్య, గోవిందాయపల్లి బాలు, చెన్నకేశవ నాయుడు, అనిల్,గోపాల్,సందీప్ పగిడి,కోనేటి కేశవ, ప్రభు, మొగల్ జిలాని,బొజ్జ చిన్నబాబు,చిన్నప్ప, కలవకూరి సురేంద్ర,పెద్దఎత్తున కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# పెన్షన్లు పంపిణీ చేసిన సొసైటీ చైర్మన్ సాంబశివారెడ్డి

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



గౌరవనీయులైన మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశానుసారం, బ్రహ్మంగారిమఠం మండలం సోమిరెడ్డిపల్లి గ్రామం నందు ఈరోజు నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి పల్లె సహకార సంఘం చైర్మన్ వెల్లటూరు సాంబశివారెడ్డి గారు పాల్గొన్నారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయడం జరిగింది.
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న చిరునవ్వే ఈ పథకం యొక్క నిజమైన విజయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు సోమిరెడ్డి పల్లె సహకార సంఘం చైర్మన్ వెల్లటూరు సాంబశివారెడ్డి గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు , సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే మూల్యం చెల్లించక తప్పదు.

## పిఆర్సీ అమలులో జాప్యాన్ని ఒప్పుకోం.

## రిలే దీక్షలలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరిక.

బద్వేలు ఉదయం ప్రతినిధి



ఉద్యోగ, ఉపాధ్యాయులను విస్మరిస్తే కూటమి ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్.జాబీర్ హెచ్చరించారు. యుటిఎఫ్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రణభేరి 3.0 కార్యక్రమంలో భాగంగా బుధవారం ఉదయం కడప కలెక్టరేట్ వద్ద యుటిఎఫ్ కడప జిల్లా శాఖ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలను చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్.జాబీర్ మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. ప్రతిపక్ష హోదాలో కూటమి పెద్దలు ఉద్యోగ, ఉపాధ్యాయులకు అనేక హామీలిచ్చారని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వస్తే 12వ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయ మెరుగైన వేతనాలను అమలు చేస్తామని, ఆర్థిక బకాయిలను నిర్ణీత గడువులోగా చెల్లిస్తామని, డిఏ లను ఎప్పటికప్పుడు చెల్లిస్తామని, సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి మెరుగైన పెన్షన్ విధానాన్ని అమలు చేస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టి రెండేళ్లు కావస్తున్నా హామీల అమలులో చిత్తశుద్ధి కనపరచడం లేదన్నారు. పిఆర్సీ గడువు ముగిసి ఇప్పటికే మూడేళ్లు అయిందని, అయినప్పటికీ పిఆర్సీ కమిషన్ ను ఏర్పాటు చేయడంలో తీవ్ర తాత్సారం చేస్తున్నదని విమర్శించారు. పిఆర్సీ అమలుకు నోచుకోకపోవడం వల్ల పదవీ విరమణ పొందుతున్న ఉద్యోగ, ఉపాధ్యాయులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. అధికారం చేపట్టిన ఆరు మాసాలలోగా చెల్లిస్తామన్న ఆర్థిక బకాయిలు, రెండేళ్లయినా పూర్తి చెల్లింపులకు నోచుకోలేదన్నారు. కేవలం 9,500 కోట్ల బకాయిలు మాత్రమే చెల్లించి, ఉద్యోగుల బకాయిలన్నింటిని చెల్లించినట్లు సాక్షాత్తు అసెంబ్లీలోనే ప్రకటన చేయడం ఉద్యోగులను వంచించడమేనన్నారు. ఇంకా 30 వేల కోట్ల పైబడిన బకాయిలు ఉద్యోగులకు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారం కోసం యుటిఎఫ్ ఉద్యమాలు చేపడుతున్న ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నదని దుయ్యబట్టారు. సమస్యల పట్ల ప్రభుత్వం సానుకూలంగా స్పందించకపోతే పోరాటాన్ని మరింత తీవ్రతరం చేస్తామని తెలిపారు, అవసరమైతే సెక్రటేరియట్ ముట్టడి చేపడతామని ఆయన హెచ్చరించారు. ఏపీ జెఏసి జిల్లా చైర్మన్ బి.శ్రీనివాసులు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు ఎన్నో ఆశలతో కూటమి ప్రభుత్వానికి పట్టం కట్టారన్నారు. గత వైసిపి ప్రభుత్వం రివర్స్ పిఆర్సీని అమలు చేసి ఉద్యోగ, ఉపాధ్యాయులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని పేర్కొన్నారు. కూటమి ప్రభుత్వం కొద్ది మేరకు ఆర్థిక బకాయిల్ని చెల్లించినప్పటికీ పూర్తిస్థాయిలో చెల్లింపులు చేపట్టకపోవడం తగదన్నారు. ఆర్థిక బకాయిలపై రోడ్ మ్యాప్ ప్రకటించి నిర్ణీత గడువులోగా బకాయిలను చెల్లించాలని కోరారు. కూటమి ప్రభుత్వం సైతం గత ప్రభుత్వ విధానాలనే అమలు చేయడం తగదన్నారు. సమస్యల పరిష్కారం కోసం రెండేళ్లుగా ఎదురుచూస్తున్నామని ప్రభుత్వం ఇప్పటికీ స్పందించకపోతే పోరాటమే శరణ్యం అన్నారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయకుమార్, పాలెం మహేష్ బాబులు మాట్లాడుతూ పాలకవర్గాలు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక రకంగా, అధికారపక్షంలోకి రాగానే మరోరకంగా వ్యవహరించడం తగదన్నారు. ప్రతిపక్ష హోదాలో ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలపై మొసలి కన్నీరు కార్చిన కూటమి పెద్దలు గద్దెనెక్కగానే ఉద్యోగుల సమస్యలను విస్మరించడం ఏంటని ప్రశ్నించారు.

# ప్రజల సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం

రాయచోటి, ఏప్రిల్ 01: (ఉదయం ప్రతినిధి)



ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లె రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు .బుధవారం అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం లోని చిన్నమండ మండలంలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ వండాడి గ్రామం హరిజనవాడలో ఇంటింటికి వెళ్లి సామాజిక పింఛన్లను లబ్ధిదారులకు అందజేశారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతి నెల ఒకటవ తేదీన అవ్వ తాతలకు వికలాంగులకు అందించే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పాల్గొని స్వయంగా లబ్ధిదారులకు సచివాలయ సిబ్బంది మండల టిడిపి నాయకులతో కలిసి పెన్షన్ అందించారు..ఈ సందర్భంగా మంత్రి కూటమి ప్రభుత్వ హయాంలో రాష్ట్ర ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అభివృద్ధి ఫలాలు అందుతున్నాయని తెలిపారు..మండలంలోని బోరెడ్డిగారిపల్లి లో మంత్రి స్వగృహం నందు జిల్లా నలుమూలల నుండి వచ్చిన అధికారులు ప్రజలతో ప్రజా దర్బార్ నిర్వహించిన రాష్ట్ర రవాణా యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఈ సందర్భంగా ప్రజల సమస్యలు,అభ్యర్థనలు, వినతులు స్వయంగా విని తక్షణ చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ప్రజలకు అందుబాటులో ఉండి,సమస్యల పరిష్కారం కోసం కృషి చేయడం తమ ప్రధాన లక్ష్యమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా పలువురు కలిసి తమ సమస్యలను వివరించగా, వాటిని పరిష్కరించేందుకు హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా కొంతమంది అధికారులు ప్రజలు దుశ్శాలువ పుష్పగుచ్చములతో మంత్రి సత్కరించినారు..చిన్నమండెం మండలం, దేవగుడిపల్లి గ్రామం, కొండమూలలో వెలసిన శ్రీ చౌడేశ్వరి దేవి జ్యోతి ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా, యువజన ఉ క్రీడా శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ...ఈ సందర్భంగా ఆలయ ఉత్సవ కమిటీ సభ్యులు మరియు గ్రామస్తులు మంత్రి బాణసంచాలు మంగళ వాయిద్యాలతో ఘన స్వాగతం పలికారు.ఈ పవిత్ర కార్యక్రమంలో పాల్గొనడం తమకు ఆనందదాయకమని మంత్రి తెలిపారు.ఈ సందర్భంగా శ్రీ శ్రీ చౌడేశ్వరి దేవి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలందరిపై ఉండాలని,ప్రతి కుటుంబం సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో ఆనందంగా జీవించాలని ఆకాంక్షించారు.ఇచ్చిన మాట నిలబెట్టుకున్న రాష్ట్ర రవాణా, క్రీడా, యువజన శాఖ మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డఅన్నమయ్య జిల్లా సంబేపల్లి మండలం దుద్యాల గ్రామం పెద్దకోడివాండ్లపల్లి కు శాశ్వత రహదారి సౌకర్యం కల్పించిన మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.దాదాపు రూ.50 లక్షలు నిధులతో సిమెంట్ రోడ్డు, బిటి రోడ్డు ఏర్పాటమంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారికి వారి సోదరుడు లక్ష్మి ప్రసాద్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన పెద్దకోడివాండ్లపల్లి గ్రామ ప్రజలు. పాల్గొన్నారు.



# నేరాల నియంత్రణ శాంతిభద్రత పై ప్రజలతో అవగాహన కార్యక్రమం

సీఐ.ఎల్ హిమగిరి ఎస్ఐ.ఎల్ సురేష్

(అరకులోయ ఉదయం న్యూస్ )

అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దర్ ఆదేశాల మేరకు అరకు సర్కిల్ పరిధిగల డుంబ్రిగూడ మండలం సొవ్వ పంచాయితీ బిట్రగండ మారుమూల గ్రామంలో అరకు సీఐ ఎల్ హిమగిరి డుంబ్రిగూడ ఎస్ఐ ఎల్ సురేష్ డాగ్ స్కాడ్ పోలీస్ సిబ్బందితో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించి కార్డెన్ సెర్చ్ అనంతరం గ్రామ ప్రజలతో సిఐ మాట్లాడుతూ
మహిళల భద్రత పై మహిళలకు అవగాహన కల్పిస్తూ,గంజాయి నేరాలు నివారణ, రోడ్డు ప్రమాదాలు నివారణ, ఆన్లైన్ మోసాలు నాటు సారా పై అవగాహన కనిపిస్తూ ప్రతి ఒక్క యువతీ యువకులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ముఖ్యంగా గంజాయి సాగు చేయడం రవాణా చేయడం చేసినట్లయితే వారిపై కేసులు నమోదు చేసి జైలుకు పంపించడం జరుగుతుందని ఎవరు కూడా గంజాయి నాటసార కు దూరంగా ఉండాలని అలాగే ఆన్లైన్ లో పంపిస్తున్న లింకులకు డబ్బుకు ఆశపడి ఎలాంటి సమాధానాలు ఇచ్చి మోసానికి పాల్పడవద్దని రోడ్డు ప్రమాదల నివారణ పై యువత కు అవగాహన కల్పిస్తూ ఎవరైనా రోడ్లపై వాహనాలతో వేగంగా
వాహనాలు నడపడం హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం ట్రాఫిక్ రూల్స్ పాటించకుండా ఉన్నట్లయితే వాళ్లపై చట్టపరమైన చర్యలు ఉంటాయని అలాగే మద్యం సేవించి వాహనాలు నడిపిన వారిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయడం జరుగుతుంది అని హెచ్చరిస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక గ్రామ పెద్దలు, ప్రజలు యువతి యువకులు మహిళలు పాల్గొన్నారు

# రేకులకుంటలో పెన్షన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



మైదుకూరు నియోజకవర్గ ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ బ్రహ్మంగారిమఠం మండలం, రేకులగుంట పంచాయతీ పరిధిలోని డి. అగ్రహారం గ్రామంలో నిర్వహించిన పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు.
ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరంగా తెలియజేసి, ప్రతి అర్హుడికి న్యాయం జరిగేలా కృషి చేస్తున్నామని తెలిపారు. ముఖ్యంగా వృద్ధులు, దివ్యాంగులకు సమయానికి పెన్షన్ అందడం వల్ల వారికి ఆర్థిక భరోసా కలుగుతోందని అన్నారు. పెన్షన్ లబ్ధిదారులు ఎమ్మెల్యే తమ కృతజ్ఞతలు తెలియజేస్తూ, కూటమి ప్రభుత్వం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. ప్రతి నెలా సమయానికి పెన్షన్ అందించడం వల్ల తమ జీవనోపాధి మెరుగుపడిందని, ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న శ్రద్ధ ప్రశంసనీయం అని పేర్కొన్నారు.
ఈ కార్యక్రమంలో కడప జిల్లా టీడీపీ అధ్యక్షుడు భూపేష్ రెడ్డి, ఎంపీపీ వీరనారాయణరెడ్డి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చెన్నుపల్లి సుబ్బారెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు ఎస్సార్ శ్రీనివాసులు రెడ్డి ,సొసైటీ అధ్యక్షుడు సాంబశివరెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు మల్లికార్జున రెడ్డి,మండలంలోని టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పెన్షన్ల పంపిణీలో పాల్గొన్న టిడిపి నేతలు

బ్రహ్మంగారిమఠం ఉదయం ప్రతినిధి



గౌరవనీయులైన మైదుకూరు ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి ఆదేశానుసారం, బ్రహ్మంగారి మఠం మండలం కక్కయ్య నగర్, పోలేరమ్మ నగర్ గ్రామం నందు ఈరోజు నిర్వహించిన 'ఎన్టీఆర్ భరోసా' సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ శివ గారు పాల్గొన్నారు. గౌరవనీయులు ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం ద్వారా లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను అందజేయడం జరిగింది.
ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న మన ఎమ్మెల్యే శ్రీ పుట్టా సుధాకర్ యాదవ్ గారి మార్గదర్శకత్వంలో, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడటమే మా లక్ష్యం. ఈ కార్యక్రమంలో భాగంగా వృద్ధులు, వితంతువులు మరియు దివ్యాంగులతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకోవడం జరిగింది. ప్రజల ముఖాల్లో కనిపిస్తున్న చిరునవ్వే ఈ పథకం యొక్క నిజమైన విజయం అని తెలుగుదేశం పార్టీ నాయకులు పూజ శివ గారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# ఐదో షెడ్యూల్ భూభాగంలో ఐటీడీఏ టెండర్లు వేయడం రాజ్యాంగ విరుద్ధం

## ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్

**(అరకులోయ ఉదయం న్యూస్ )**




అరకులోయ మండలం కొత్తవలస గ్రామంలో అత్యంత విలువైన 2.5 ఎకరాల గిరిజన భూమిని "కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ ఎకో-కాటేజీల" పేరుతో ప్రైవేట్ కంపెనీలకు ధారాదత్తం చేయడానికి ఐటీడీ పాడేరు జారీ చేసిన టెండర్ సెర్ఫ్ నోటిఫికేషన్‌ను ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ తీవ్రంగా వ్యతిరేకిస్తుంది

అరకులోయ గిరిజన సంఘం భవనంలో మీడియా సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో సురేంద్ర జిల్లా ప్రధాన కార్యదర్శి పొద్దు బాలదేవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏజెన్సీ ప్రాంతాల్లో తీసుకునే ఇటువంటి

చర్య వల్ల ఐదో షెడ్యూల్ ప్రాంతాల్లోని ఆదివాసీ స్వయంపాలన హక్కులను మరియు సుప్రీంకోర్టు తీర్పులను బేఖాతరు చేయడమేనని ఆగ్రహం వ్యక్తం చేసారు

రాజ్యాంగంలోని ఐదో షెడ్యూల్ ప్రకారం ఆదివాసీ ప్రాంతాల్లో భూమిపై పూర్తి హక్కులు గిరిజనులకే ఉంటాయి. సుప్రీంకోర్టు ఇచ్చిన చారిత్రాత్మక 'సమత' తీర్పు ప్రకారం.. షెడ్యూల్ ఏరియాలో ప్రభుత్వ భూమిని కూడా ప్రైవేట్ వ్యక్తులకు లేదా కంపెనీలకు లీజుకు ఇచ్చే అధికారం ప్రభుత్వానికి లేదు. కేవలం గిరిజనులకు లేదా గిరిజన సహకార సంఘాలకు మాత్రమే ఇటువంటి ప్రాజెక్టుల నిర్వహణ బాధ్యత అప్పగించాలి. ప్రైవేట్ ఏజెన్సీల కోసం టెండర్లు పిలవడం ముమ్మాటికీ చట్టవిరుద్ధం మాని అన్నారు.

పెసా (రాజుూూా) చట్టం ప్రకారం షెడ్యూల్ ప్రాంతాల్లో ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినా, భూముల కేటాయింపులు చేసినా స్థానిక గ్రామసభల తీర్మానం తప్పనిసరి. చొంపి,కొత్తవలస గిరిజనుల అభిప్రాయం తీసుకోకుండా, గ్రామసభల అనుమతి లేకుండా ఏకపక్షంగా టెండర్లు ఎలా నిర్వహిస్తారాని ప్రశ్నించారు.

కాఫీ సాగు ఆదివాసుల జీవనాధారం. కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ పేరుతో ఆదివాసీ ప్రాంత సంపదను కార్పొరేట్ శక్తులకు అప్పగించడం వల్ల స్థానిక గిరిజనులు కేవలం కూలీలుగా మిగిలిపోతారు. 15 ఏళ్ల పాటు సుదీర్ఘ లీజుకు ఇవ్వడం అంటే అది గిరిజన భూములపై ప్రైవేట్ వ్యక్తుల ఆధిపత్యాన్ని శాశ్వతం చేయడమేనానీ విమర్శించారు.

ఎకో-కాటేజీల పేరుతో 2.5 ఎకరాల్లో రిసార్టులు నిర్మించడం వల్ల అరకు ప్రాంత పర్యావరణ సమతుల్యత దెబ్బతింటుంది. పర్యావరణ హితమైన నిర్మాణాలు అని చెబుతున్నా, పర్యాటకం పేరుతో ప్రైవేట్ కంపెనీలు ఆదివాసీ సంస్కృతిని, అడవిని ధ్వంసం చేసే ప్రమాదం ఉందాని తెలిపారు. ఫిబ్రవరి 23, 2026న జారీ చేసిన అరకు కాఫీ ఎక్స్‌పీరియన్స్ సెంటర్ టెండర్ నోటిఫికేషన్‌ను తక్షణమే రద్దు చేయాలాని,ఆదివాసీ ప్రాంతాల్లోని పర్యాటక ప్రాజెక్టులను ప్రైవేట్ ఏజెన్సీలకు కాకుండా, స్థానిక గిరిజన యువతతో కూడిన సహకార సంఘాలకు లేదా గిరిజన కార్పొరేషన్లకు మాత్రమే అప్పగించాలని

ప్రభుత్వం చట్టాలను గౌరవించకుండా ప్రైవేట్ కంపెనీలకు భూములు కట్టబెట్టాలని చూస్తే, ఆదివాసులకు ఏకం చేసి పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతమన్నారు

ఐటీడీఏ కేవలం గిరిజన సంక్షేమం కోసం పనిచేయాలి తప్ప, కార్పొరేట్ కంపెనీలకు ఏజెంట్‌గా వ్యవహరించకూడదని ఆదివాసీ గిరిజన సంఘం హెచ్చరిస్తోంది. ఈ టెండర్ల ప్రక్రియను నిలిపివేయకపోతే అల్లూరి జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు

ఈ సమావేశంలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు ఎస్ ధర్మన్నపడాల్ మండల అధ్యక్షులు జి చినబాబు కార్యదర్శి జి బుజ్జిబాబు పాల్గొన్నారు

# కల్తీ అల్లం వెల్లుల్లి పేస్ట్ ఫ్యాక్టరీ యజమాని అరెస్ట్?

**హైదరాబాద్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



హైదరాబాద్‌లోని కాటేదాన్‌లో హానికరమైన రసాయనాలను ఉపయోగించి కల్తీ అల్లం-వెల్లుల్లి పేస్ట్‌ను తయారు చేస్తున్న ఒక ఫ్యాక్టరీని అధికారులు కనుగొన్నారు. 4,000 కిలోగ్రాములకు పైగా కల్తీ పేస్ట్ మరియు 6,000 కిలోగ్రాముల ముడి పదార్థాలను స్వాధీనం చేసుకున్నారు. హసన్ అలీ అనే వ్యక్తిని టాస్క్ ఫోర్స్ మరియు హెచ్-ఫాస్ట్ అధికారులు అదుపులోకి తీసుకున్నారు. ఉత్పత్తి కేంద్రం అత్యంత అపరిశుభ్రంగా ఉందని నివేదించబడటంతో, దుకాణాల్లో అమ్మే పేస్ట్‌ను కొనుగోలు చేయడంపై ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# మహిళలు మీ గుండె ఆరోగ్యం పట్ల బీకేర్ ఫుల్?

**మహిళలకు పెనుముప్పుగా మారుతున్న ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్! డాక్టర్. యమున**

**కరీంనగర్ ప్రతినిధి, ఉదయం న్యూస్**



డాక్టర్. యమున మాట్లాడుతూ భారతదేశంలో మహిళల మరణాలకు గుండె జబ్బులే ప్రధాన కారణం. మహిళల్లో విభిన్నంగా ఉండే హార్ట్ ఎటాక్ లక్షణాలు:మెనోపాజ్ తర్వాత తగ్గే ఈస్ట్రోజెన్ హార్మోన్ రక్షణ అధిక రక్తపోటు,ఊబకాయంతో పెరుగుతున్న ముప్పు,జీవనశైలి మార్పులతోనే గుండె ఆరోగ్యం పదిలం. గుండెపోటు అనగానే సాధారణంగా పురుషులకే వస్తుందనే అపోహ చాలామందిలో ఉంది. కానీ వాస్తవానికి ఇది మహిళల ప్రాణాలకు కూడా పెనుముప్పుగా మారుతోంది. ప్రపంచ ఆరోగ్య సంస్థ డబ్ల్యూహెచ్ఓ,గణాంకాల ప్రకారం.. 2021లో భారతదేశంలో కొవిడ్-19 తర్వాత మహిళల మరణాలకు'ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్ ఐహెచ్ డీ' రెండో ప్రధాన కారణమని తేలింది. ఆ ఏడాది లక్ష మందిలో 159.9 మంది కొవిడ్ వల్ల మరణించగా,99.4 మంది ఈ గుండె జబ్బు కారణంగా ప్రాణాలు కోల్పోయారు..ఇస్కీమిక్ హార్ట్ డిసీజ్‌నే కరోనరీ హార్ట్ డిసీజ్ అని కూడా పిలుస్తారు. గుండెకు రక్తాన్ని సరఫరా చేసే ధమనుల గోడలలో కొవ్వు పదార్థం ప్లాక్, పేరుకుపోవడం వల్ల ఈ సమస్య తలెత్తుతుంది కాలక్రమేణా రక్తనాళాలు సన్నబడి,రక్త ప్రసరణకు ఆటంకం ఏర్పడుతుంది..డాక్టర్. యమున తెలిపారు.

# రెవెన్యూ సేవల్లో అలసత్వం వద్దు

## తప్పులు లేని పాస్ పుస్తకాలే లక్ష్యం

## గడువులోగా సేవలు అందించాలి

## రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు

**ఉదయం న్యూస్ పాడేరు అల్లూరి జిల్లా (డుంబ్రిగూడ) ఏప్రిల్ 01:**



మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో రెవిన్యూ డివిజనల్ అధికారి ఎంవీఎస్ లోకేశ్వరరావు, తహసీల్దార్ త్రివేణి గ్రామ రెవెన్యూ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రెవెన్యూ డివిజనల్ అధికారి రెవెన్యూ సేవలు, పట్టాదారు పాస్ పుస్తకాల సవరణలు మరియు ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పంపిణీ చేస్తున్న రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్ పుస్తకాల విషయంలో అధికారులు అత్యంత జాగ్రత్తగా ఉండాలని తహసీల్దార్ ఆదేశించారు. డ్రాఫ్ట్ పాస్ పుస్తకాలను ఈ కే యై సి ద్వారా సరిచూసి, ఎలాంటి తప్పులు దొర్లకుండా తహసీల్దార్ లాగిన్‌లో సవరణలు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. మ్యుటేషన్లు, కొత్త రైస్ కార్డులు మరియు వివిధ రకాల ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే దరఖాస్తులను నిర్ణీత గడువులోపు మాత్రమే పరిష్కరించాలని, ప్రజలను కార్యాలయాల చుట్టూ తిప్పించకూడదని హెచ్చరించారు. ముఖ్యంగా PGRS గ్రీవెన్స్ అర్జీల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి, వాటిని సత్వరమే పరిష్కరించాలని సూచించారు. ప్రభుత్వ సేవలపై ప్రజల అభిప్రాయాలను తెలుసుకునేందుకు వస్తున్న IVRS ఫోన్ కాల్స్ పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆర్డీవో పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవగాహన సదస్సులు ఏర్పాటు చేసి, ప్రభుత్వ సేవలు పొందే విధానం, ఫోన్ కాల్స్‌కు స్పందించే తీరుపై వివరించాలని అధికారులను ఆదేశించారు. రెవెన్యూ యంత్రాంగం ప్రజల పట్ల సానుకూల దృక్పథంతో ఉండాలని, కార్యాలయానికి వచ్చే ప్రతి ఒక్కరూ సంతృప్తి చెందేలా సేవలు అందించాలని కోరారు. ఈ సమావేశంలో మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్, అన్ని గ్రామాల వీఆర్వో లు మరియు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తు ఖరీఫ్ నందు రైతులు ఉల్లి సాగును తగ్గించాలి...ఏవో సురేష్ బాబు

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



ముందస్తు ఖరీఫ్ (ఎండాకాలం) నందు రైతులు ఉల్లి సాగును సాధ్యమైనంత వరకు తగ్గించాలని కర్నూలు జిల్లా కలెక్టర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు తుగ్గలి మండల వ్యవసాయ అధికారి సురేష్ యాదవ్ తెలియజేశారు. బుధవారం రోజు ఆయన మాట్లాడుతూ స్థానిక పరిస్థితుల ఆధారంగా అనుకూలమైన ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ తెలియజేశారని,సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు అందరూ రైతులకు సరైన అవగాహన కల్పించి ఇతర పంటలను సాగు చేసే విధంగా రైతులను ప్రోత్సహించాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారన్నారు. మార్కెట్ పరిస్థితులను ఆధారంగా రైతులకు లాభం కలిగేలా పంట ఉత్పత్తులను ప్రోత్సహించాలని కలెక్టర్ తెలియజేశారని ఏవో తెలియజేశారు. కావున సంబంధిత అధికారులు అందరూ కఠినంగా ఈ నియమాలను పాటించి క్షేత్రస్థాయిలో పర్యవేక్షణను చేసి ఎండాకాలంలో ఉల్లి సాగును తగ్గించే విధంగా చర్యలు చేపట్టాలని మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు తెలియజేశారు.

## ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ చేసిన మండల కన్వీనర్ ఖాసీం వలి

**నందవరం (ఉదయం న్యూస్)**



రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం పింఛన్ దారుల సంక్షేమానికి పెద్దపీట వేస్తూ, పింఛన్లను పంపిణీ చేసి లబ్ధిదారుల ఇళ్లల్లో వెలుగులు నింపింది. ప్రభుత్వ ఆదేశాల మేరకు, ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకూడదనే ఉద్దేశంతో పింఛన్ సొమ్మును పంపిణీ చేస్తున్నారు. నందవరం మండలో జగ్గాపురం ,బాపురం గ్రామాలలో మండల కన్వీనర్ కాసిం వలి ఆధ్వర్యంలో వివిధ గ్రామాల్లో పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణంలో ప్రారంభమైంది. స్వయంగా సచివాలయ సిబ్బందితో కలిసి గ్రామాల్లో పర్యవేక్షిస్తూ,ప్రతి లబ్ధిదారునికీ పింఛన్ అందుతోందో లేదో అని దగ్గరుండి పంపిణీ చేశారు. సందర్భంగా మండల కన్వీనర్ కాసిం వలి మాట్లాడుతూ ముఖ్యమంత్రి,ఎమ్మెల్యే జయ నాగేశ్వర్ రెడ్డి ఆశయాలకు అనుగుణంగా,మన మండలంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందజేస్తున్నాం. పేదవాడి ముఖంలో చిరునవ్వు చూడటమే కూటమి ప్రభుత్వ లక్ష్యం. ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ మొత్తాన్ని పెంచడమే కాకుండా, సమయానికి ముందే లబ్ధిదారుల చేతికి నగదు అందించడంపై సర్వత్రా హర్షం వ్యక్తమవుతోంది. అధికారులు, సిబ్బంది సమన్వయంతో పంపిణీ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేస్తున్నాం," అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రబీ యాసంగి 2025-26 ప్యాడీ కొనుగోళ్లకు సమగ్ర ఏర్పాట్లు చేయాలి: జిల్లా కలెక్టర్ కె. హైమావతి

**సిద్దిపేట ప్రతినిధి, ఉదయం న్యూస్**




జిల్లాలో రబీ యాసంగి 2025-26 సీజన్‌లో ప్యాడీ కొనుగోళ్లను సజావుగా నిర్వహించేందుకు కొనుగోలు కేంద్రాల్లో ముందుగానే అన్ని ఏర్పాట్లు పూర్తి చేసి సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కె. హైమావతి సూచించారు. బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో వరిధాన్యం సేకరణ, మద్దతు ధర అమలు అంశాలపై డీఆర్డీఓ, సహకార శాఖ, మెప్మా తదితర శాఖల అధికారులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని పలు సూచనలు, ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ. ఈసారి జిల్లాలో ధాన్యం దిగుబడి గణనీయంగా పెరిగిన నేపథ్యంలో, అందుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని తెలిపారు. కేంద్రాల్లో రైతులకు అవసరమైన మంచినీటి సదుపాయం, టెంట్లు, బ్యానర్లు, ప్యాడీ క్లీనర్లు, రిజిస్టర్లు, టార్పాలిన్లు ఏర్పాటు చేయడంతో పాటు, కేంద్రం బార్డర్ వరకు స్పష్టంగా కనిపించేలా లైటింగ్ సదుపాయం కల్పించాలని సూచించారు.

అకాల వర్షాల కారణంగా ధాన్యం తడిసి నష్టపోకుండా ఎత్తైన ప్రదేశాల్లో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేలా చూడాలని, రైతులు పండించిన పంటను కల్లాల్లో బాగా ఆరబెట్టిన తర్వాత మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చేల రైతులకు అవగాహన కల్పించాలని అన్నారు. అదేవిధంగా, రోడ్లపై ధాన్యం ఆరబెట్టకుండా రైతులకు తెలియజేయాలని సూచించారు.

ధాన్యాన్ని బాగా తూర్పారబెట్టిన తరువాత మాత్రమే కొనుగోలు కేంద్రాల నుంచి మిల్లులకు తరలించేలా చూడాలని, రైతులతో పూర్తి బాధ్యతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి కన్సెంట్ తీసుకోవాలని తెలిపారు.

ఈ నెలలో ధాన్యం దిగుబడి అధికంగా ఉండే అవకాశం ఉన్నందున ప్రతి కొనుగోలు కేంద్రంలో మాయిశ్చర్ మీటర్లు, గన్నీ బ్యాగులు, టార్పాలిన్లు, ప్యాడీ క్లినర్లు ముందుగానే సిద్ధం చేసుకోవాలని ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతిరోజూ ఉదయం ధాన్యాన్ని లారీల్లో లోడ్ చేసి మధ్యాహ్నం కల్లా మిల్లులకు తరలించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

మిల్లుల సామర్థ్యాన్ని బట్టి కేటాయించిన ధాన్యం దిగుమతి చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని, స్టోరేజ్ సామర్థ్యాన్ని ముందుగానే సమీక్షించుకోవాలని, అవసరమైతే అదనపు నిల్వ స్థలాన్ని సిద్ధం చేసుకోవాలని అన్నారు. ఎక్కడైనా లోపాలు తలెత్తితే బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాలను ధృవీకరించడంలో నిర్లక్ష్యం వహిస్తే వ్యవసాయ శాఖ అధికారులపై కూడా తీవ్ర చర్యలు ఉంటాయని కలెక్టర్ స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో డీఆర్డీఓ జయదేవ్ ఆర్య, సివిల్ సప్లై అధికారి తనూజ, డియం సివిల్ సప్లై అధికారి గోపీకృష్ణ, ఎల్డియం హరిబాబు, మార్కెటింగ్ అధికారి నాగరాజు, అడిషనల్ డిఆర్డిఏ సుధీర్ బాబు, మెప్మా పిడి హన్మంత్ రెడ్డి మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# మాకు న్యాయం చేయండి చేయండి

## సునంద పొదుపు గ్రూప్ మహిళా సభ్యులు



**కౌతాళం ఉదయం న్యూస్ ::**

బుకీపర్ వీళ్ళ నిర్లక్ష్యం వల్ల పేదల పొట్ట కొడుతున్నారు. అని మహిళ సంఘము సభ్యులు వాపోయారు. కౌతాళం మండలం మరలి గ్రామం సునంద పొదుపు సంఘం 2023 సంవత్సరంలో 7 లక్షలకు లోన్ తీసుకోవడం జరిగింది. ప్రతినెల 25 వేల చొప్పున కట్టవలసిందిగా 28 నెలలకు పూర్తి చేయడం జరిగినది. ఈ గ్రూపు వారు బ్యాంకు వెళ్లి కొత్త లోన్ అడగగా మీరు ఇంకా డబ్బులు కట్టవలసి ఉంది 41000 బ్యాలెన్స్ ఉందని తెలియజేశారు. మేము బుక్ కీపర్ దగ్గరికి వెళ్లగా మేము మొత్తం డబ్బులు కట్టాము బ్యాంకు నందు పెండింగ్ చూపిస్తుంది అని అడగగా నాకు ఎటువంటి సంబంధం లేదు ఎవరు చెప్పుకుంటారో చెప్పుకోండి అని బెదిరిస్తున్నాడు. గత నాలుగు నెలలు క్రితం నుండి ఈ సమస్య గురించి ఏబీఎన్ దగ్గర చర్చించినారు. డబ్బులు ఇస్తానని ఒప్పుకున్నారని తీరా ఇప్పుడు చూస్తే నేను ఇవ్వను ఎవరు చెప్పుకుంటావు చెప్పుకో అని బెదిరిస్తున్నాడు. ఆ గ్రూపు సంఘం వారు ఏం చేయాలి తోచని స్థితిలో పోలీస్ స్టేషన్ వెళ్లి కంప్లైంట్ ఇవ్వగా పొదుపు సంఘం శ్రీ శక్తి కార్యాలయం వారు ఇస్తేనే మేము కంప్లీట్ తీసుకుంటాము. అని చెబుతున్నారు. ఇలాంటి సమస్యలను తీర్చడానికి అధికారులు ఉన్నారా లేరా, మండల సమైక్య లీడర్లు వీటిపై ఏమి స్పందన లేదు. మండలంలో ఇలాంటి గ్రూపులో ఎంతమంది ఇబ్బంది పడుతున్నారు వీరికి న్యాయం చేసేది ఎవరు ఇకనైనా స్పందించి మాకు న్యాయం చేయవలసిందిగా కోరారు.



# డ్రై ఫ్రూట్స్ తింటే..

ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫ్రూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫ్రూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.









ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా - 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్-ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.











# మైదా, వరి పిండి బదులు..!

మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,పోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్ధకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.












# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..

చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు.

షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది.

రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.







# ఈజీగా బరువు తగ్గుతారు..

అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.

మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.




# చెమట పడుతుందా..

చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో అస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.



# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..

బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.



# కొబ్బరినూనెతో..!

కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# ప్రత్యేక అవసరాల పిల్లలు, అంగన్వాడీలు, పాఠశాలలపై ప్రత్యేక దృష్టి సారించండి



**పాణ్యం/నంద్యాల, ఏప్రిల్ 01:- ఉదయం న్యూస్ ప్రతినిధి**

జిల్లాలో ప్రభుత్వ విద్యా, పోషణ సేవల నాణ్యతను మెరుగుపరచడమే లక్ష్యంగా విధులు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం పాణ్యం మండలంలో విస్తృతంగా పర్యటిస్తూ పలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా సేవల అమలు తీరును సమీక్షిస్తూ సంబంధిత అధికారులకు కీలక సూచనలు జారీ చేశారు.మొదటగా సమగ్ర శిక్ష అభియాన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రత్యేక అవసరాల పిల్లల శిక్షణ కేంద్రం (భవిత సెంటర్)ను పరిశీలించిన కలెక్టర్, కేంద్రం పరిసరాలు అపరిశుభ్రంగా ఉండడం, పిల్లల హాజరు శాతం తక్కువగా ఉండడం, సరైన వసతులు లేకపోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పిల్లలకు అనుకూలమైన వాతావరణం కల్పించడం, హాజరు శాతం పెంచడం, అవసరమైన అన్ని సౌకర్యాలను తక్షణం కల్పించాల్సిందిగా ఆదేశించారు. అలాగే ఐఈ రిసోర్స్ పర్సన్‌ల పనితీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తూ, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని గట్టిగా ఆదేశించారు.అనంతరం పాణ్యం మండలంలోని అంగన్వాడి కేంద్రాలు (4, 5)ను పరిశీలించిన కలెక్టర్, పిల్లల హాజరు నమోదు విధానాన్ని సమీక్షించి హాజరు శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. వంటగదిలోని ఆహార పదార్థాల నాణ్యతను పరిశీలించి, ప్రభుత్వం నిర్దేశించిన మెనూను ఖచ్చితంగా అమలు చేయాలని అధికారులకు ఆదేశించారు. కేంద్ర పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేకంగా దృష్టి సారిస్తూ, ముఖ్యంగా టాయిలెట్ల నిర్వహణలో నిర్లక్ష్యం చోటుచేసుకోకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.తదుపరి పాణ్యం మండలంలోని ఎంపీ యుపిఎస్ ఉర్దూ పాఠశాలను పరిశీలించిన కలెక్టర్, మధ్యాహ్న భోజన పథకం అమలుపై సమగ్రంగా ఆరా తీశారు. సన్నబియ్యం సరఫరా జరుగుతోందా అనే అంశాన్ని అధికారులను అడిగి తెలుసుకుంటూ, విద్యార్థులకు అందిస్తున్న ఆహారాన్ని స్వయంగా పరిశీలించారు. ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందించాలని స్పష్టం చేశారు. అదేవిధంగా విద్యార్థుల హాజరు నమోదు విధానం, పాఠశాల పరిసరాల పరిశుభ్రతపై ఉపాధ్యాయులకు సూచనలు జారీ చేశారు. పిల్లల విద్య, ఆరోగ్యం, పోషణ అంశాలలో ఎలాంటి రాజీ ఉండదని స్పష్టం చేశారు. ప్రభుత్వ పథకాలు క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు కావడం ద్వారా ప్రజలకు పూర్తి స్థాయి లాభాలు అందేలా అధికారులు కట్టుబడి పనిచేయాలని సూచించారు. సంబంధిత విభాగాలు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ సేవల నాణ్యతను మరింత మెరుగుపరచాలని కలెక్టర్ ఆదేశించారు.

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేసిన టిడిపి జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ నీటి సంఘం వైస్ చైర్మన్ భూసి రెడ్డి.

**ఉదయం న్యూస్ శిరివెళ్ల**



శిరివెళ్ల ఏప్రిల్ 1:- మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో అర్హులైన పెన్షన్ దారులకు తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ఉపాధ్యక్షురాలు కల్లూరి శకుంతలమ్మ శేష ఓబులరెడ్డి మరియు నీటి సంఘం వైస్ చైర్మన్ సి బూసిరెడ్డి ఎన్టీఆర్ భరోసా పెన్షన్లను పంపిణీ చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకం ఆళ్లగడ్డ శాసన సభ్యురాలు భూమా అఖిలప్రియ గారి ఆదేశాల మేరకు సామాజికంగా వెనుకబడిన వర్గాలకు ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ చేశామని శకుంతలమ్మ తెలియజేశారు. వృద్ధులు వికలాంగులు వితంతువులు దీర్ఘకాలిక రోగులకు ఆర్థికంగా అండగా నిలవడానికి రూపొందించిన ఎన్టీఆర్ భరోసా పథకం ద్వారా లబ్ధిదారులకు నెలకు రూ. 4,000 నుంచి రూ. 15,000 వరకు ఆర్థిక సాయం అందించడం జరుగుతున్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది లబ్ధిదారులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో ప్రారంభమైన విబి--జిరాంజి పనులు

**భూమి పూజ చేసి పనులను ప్రారంభించిన మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



కేంద్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన విబి--జిరాంజి పనులు బుధవారం నుండి మండల కేంద్రమైన తుగ్గలి లో ప్రారంభమయ్యాయి.ఈ పనులను మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ జెడ్పిటిసి వరలక్ష్మి మాట్లాడుతూ వలసల నివారణ కొరకే కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఈ పథకాన్ని ప్రవేశపెట్టాయని,ప్రతి ఒక్కరు ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకొని లబ్ధి పొందాలని ఆమె తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈసీ రాజశేఖర్,టిఏ రామకృష్ణ,మాజీ వైస్ ఎంపీపీ విజయ భాస్కర్,సీనియర్ మేట్ చంద్ర,ఉపాధి కూలీలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా లయోలా పాఠశాల 8వ వార్షికోత్సవ వేడుకలు

**హాజరైన మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు.**

**తుగ్గలి:ఉదయం న్యూస్:**



తుగ్గలి మండల పరిధిలోని పెండేకల్ ఆర్.ఎస్ గ్రామం నందు గల లయోలా పాఠశాల యొక్క 8వ వార్షికోత్సవ వేడుకలు పాఠశాల యందు బుధవారం రోజున ఘనంగా జరిగాయి.ఈ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు హాజరయ్యారు.ఈ సందర్భంగా మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఏడు వసంతాలు పూర్తి చేసుకుని ఎనిమిదవ వసంతంలోకి అడుగుపెడుతున్న లయోలా పాఠశాల యాజమాన్యానికి ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ పిల్లలందరూ క్రమశిక్షణతో విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను చేరుకొని తల్లిదండ్రులకు,పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని ఆయన తెలియజేశారు.గత నెలలో జరిగిన ఒలంపియాడ్ పరీక్షలలో గెలిచి సత్తా చాటినటువంటి విద్యార్థులకు ఆయన బహుమతులను ప్రదానం చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ ఎనిమిదవ వార్షికోత్సవ వేడుకలకు విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు మండల విద్యాధికారి రమా వెంకటేశ్వర్లు,విద్యార్థుల తల్లిదండ్రులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో లయోలా స్కూల్ ఫౌండర్ ఎర్రం గోపాల్ రెడ్డి,స్కూల్ కరస్పాండెంట్స్ మేఘనాథ్ రెడ్డి,విష్ణువర్ధన్ రెడ్డి,ప్రిన్సిపల్ నాగదివ్య,హెడ్మాస్టర్ నాగరాజు మరియు పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ రాజన్న దేవస్థానంలో నూతన డీఈఓగా బాధ్యతలు స్వీకారం:

**వేములవాడ ప్రతినిధి, ఉదయం న్యూస్**




రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడలోని దక్షిణ కాశిగా పేరుగాంచిన తెలంగాణ అతిపెద్ద దేవాలయం శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం నూతన డీఈఓగా భాస్కర్ బాధ్యతలు స్వీకరించారు.దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు రాజన్న ఆలయంలో ఆయన బాధ్యతలు చేపట్టారు. అనంతరం స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.తర్వాత స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు వారికి ఆశీర్వచనం అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో రమాదేవి స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఉద్యోగులు, అర్చకులు, వేద పండితులు పాల్గొన్నారు.

## కరాలపాడు లో పింఛన్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే యరపతినేని

**పిడుగురాళ్ల, ఉదయం న్యూస్, ఏప్రిల్ 01:**



పల్నాడు జిల్లా, గురజాల నియోజకవర్గం, పిడుగురాళ్ల మండలం, కరాలపాడు గ్రామం నందు ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో గురజాల శాసనసభ్యులు యరపతినేని శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. అనంతరం కరాలపాడు గ్రామానికి చెందిన వివిధ రకాల పింఛన్ దారులకు పింఛన్లను పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పిడుగురాళ్ల ఎంపీడీవో నాగచంద్రిక కుమారి, సచివాలయ సిబ్బంది, పింఛన్ లబ్ధిదారులు, పిడుగురాళ్ల మండలంలో వివిధ హోదాల్లో వున్న కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, యువత, మహిళలు పాల్గొన్నారు.

# వసతి గృహాల్లో ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవు



**పట్టుదలతో కష్టపడి చదవండి**

**బాల్య వివాహాలు వద్దు:స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహాలు చేసుకోవాలి జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**

**కర్నూలు, ఏప్రిల్ 01**

వసతి గృహాల్లో విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లేకపోతే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి సంక్షేమ శాఖల అధికారులను ఆదేశించారు.బుధవారం గోనెగండ్ల మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల వెనుకబడిన సంక్షేమ శాఖ వసతి గృహాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్ లో కూరగాయలు, ఆహారపదార్థాలను తనిఖీ చేశారు. అనంతరం విద్యార్థినులతో ముచ్చటించి, విద్యా బోధన, భోజనం,బాల్య వివాహాలు తదితర అంశాలపై మాట్లాడారు. విద్యార్థి దశ అనేది జీవితానికి పునాది వంటిదని, ఈ దశలోనే ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన దిశగా కృషి చేస్తే భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవచ్చుని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు.మొదటగా స్టోర్ రూమ్‌ను పరిశీలించిన కలెక్టర్, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. ఎండిపోయిన పచ్చిమిర్చి కనిపించడంతో అసంతృప్తి వ్యక్తం చేస్తూ, ఆహార పదార్థాల నాణ్యతలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదని సంబంధిత అధికారులను ఆదేశించారు. వసతి గృహ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, విద్యార్థులకు నాణ్యమైన, రుచికరమైన భోజనం అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.భోజనం, విద్య,వసతి తదితర అంశాలపై ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షణ చేస్తోందని, అధికారులు ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం విద్యార్థులతో ముచ్చటించారు. మెనూ ప్రకారం భోజనం అందుతోందా, ఆహారం నాణ్యత ఎలా ఉంది, సరిపడా ఇస్తున్నారా అని ఆరా తీశారు. వారానికి ఎన్ని గుడ్లు అందిస్తున్నారు , చిక్కీలు వంటి పోషకాహారం అందుతున్నాయా అనే విషయాలను అడిగి కూడా తెలుసుకున్నారు. త్రాగునీటి వసతి, టాయిలెట్ల పరిశుభ్రత, వసతి గృహంలో ఇతర సౌకర్యాలపై విద్యార్థులను ప్రశ్నించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.. అలాగే బాల్యవివాహాలపై అవగాహన కల్పిస్తూ, ఎక్కడైనా అలాంటివి గమనించినట్లయితే వెంటనే ఉపాధ్యాయులు లేదా వార్డెన్ కు సమాచారం ఇవ్వాలని విద్యార్థులకు సూచించారు. బాల్య వివాహాలు వద్దని, జీవితంలో స్థిరత్వం సాధించిన తర్వాతే వివాహం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు జీవితంలో ఎదురయ్యే కష్టాలను ధైర్యంగా ఎదుర్కొని పరిష్కరించుకోవాలని, సామాజిక మాధ్యమాలకు దూరంగా ఉండి చదువుపై పూర్తి దృష్టి పెట్టాలని సూచించారు.

## పేదల సేవలో... యన్ టి ఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ -- 25వ వార్డు, ఎస్.ఎం.టీ కాలనీలో ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి వెల్లడి

**ఎమ్మిగనూరు ఉదయం న్యూస్ ప్రతినిధి**



ఎమ్మిగనూరు పట్టణంలోని 25వ వార్డు ఎస్.ఎం.టీ కాలనీలో నిర్వహించిన పేదల సేవలో ఎన్‌టీఆర్ భరోసా పెన్షన్ పంపిణీ కార్యక్రమంలో గౌరవ ఎమ్మెల్యే డాక్టర్ బీ.వీ. జయ నాగేశ్వర్ రెడ్డి గారు పాల్గొన్నారుఈ సందర్భంగా వృద్ధాప్య, ఒంటరి మహిళలు, దివ్యాంగులకు చెందిన లబ్ధిదారులకు పెన్షన్లు పంపిణీ చేశారు.ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఈరోజు నుండి అమలు చేస్తున్న చేనేతలకు ఉచిత విద్యుత్ పథకం ద్వారా వారికి కలిగే ప్రయోజనాల గురించి, చేనేత కుటుంబాలకు వివరించారు.ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ద్వారా పేద, బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకురావడమే లక్ష్యమన్నారు. అలాగే తాగునీరు, డ్రైనేజ్ వ్యవస్థ, సీసీ రోడ్లు, విద్యుత్ స్తంభాలు మరియు వీధి దీపాలు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.అదనంగా, మహిళల కోసం స్త్రీశక్తి ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, అన్నదాత సుఖీభవ పథకం, డీఎస్సీ ద్వారా ఉపాధ్యాయ నియామకాలు, కానిస్టేబుల్ ఉద్యోగాలు తదితర సంక్షేమ మరియు ఉపాధి కార్యక్రమాలను ప్రస్తావించారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కుర్ని కార్పొరేషన్ చైర్మన్, ఏఎంసీ చైర్మన్, పార్లమెంట్ కమిటీ ఉపాధ్యక్షులు, మున్సిపల్ కమిషనర్ మరియు సిబ్బంది, పట్టణ మరియు వార్డు కమిటీ సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఉదయం న్యూస్





# అక్షయ్‌ఖన్నాకు ప్రశాంత్ గ్రీటింగ్స్

**మహాకాళిపై త్వరలోనే వివరాలు వెల్లడిస్తామని ప్రకటన**


బాలీవుడ్ నటుడు అక్షయ్ ఖన్నా కేవలం తన నటనతోనే మాట్లాడతారని, ఆయనతో కలిసి పనిచేయడం తనకు దక్కిన గౌరవమని ప్రశాంత్ వర్మ పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా ప్రశాంత్ వర్మ ప్రత్యేక పోస్ట్‌ను పంచుకున్నాడు. నిజమైన టాలెంట్‌కు అరుపులు అవసరం లేదని నిరూపించే నటుడు అక్షయ్ ఖన్నా. ఆయన స్క్రీన్ ప్రెజెన్స్, పెర్ఫార్మెన్స్ ఎప్పుడూ ఒక ప్రత్యేకమైన క్లాస్‌ను చాటుతాయని ప్రశాంత్ వర్మ కొనియాడారు. అలాగే ప్రశాంత్ వర్మ తన సినిమాటిక్ యూనివర్స్ లో భాగంగా వీరిద్దరి కాంబినేషన్‌లో రాబోతున్న 'మహాకాళి', 'అధీర',



మరియు 'జై హనుమాన్' చిత్రాల గురించి త్వరలోనే మరిన్ని అప్‌డేట్స్ ఇస్తామని హింట్ ఇచ్చాడు. అక్షయ్ ఖన్నా ప్రస్తుతం ప్రశాంత్ వర్మ నిర్మిస్తున్న 'మహాకాళి' చిత్రంలో అసుర గురువు 'శుక్రాచార్యుడి' పాత్రలో నటిస్తున్నారు. ఇది ఆయనకు తెలుగులో తొలి చిత్రం కావడం విశేషం. ప్రస్తుతం అక్షయ్ ఖన్నాకు సంబంధించిన షూటింగ్ పార్ట్ పూర్తయిందని, అవుట్‌పుట్ చాలా అద్భుతంగా వచ్చిందని చిత్ర యూనిట్ వర్గాలు చెబుతున్నాయి. ప్రశాంత్ వర్మ క్రియేట్ చేస్తున్న ఈ మైథలాజికల్ యూనివర్స్ కోసం ప్రేక్షకులు ఎంతగానో ఎదురుచూస్తున్నారు.

# దురంధర్-2 ఓ చెత్త సినిమా అక్కసు వెళ్లగక్కిన ఓవైసీ

ధురంధర్ 2' సినిమాపై హైదరాబాద్ ఎంపీ, మజ్లిస్ పార్టీ అధినేత అసదుద్దీన్



ఒవైసీ 'తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. రణ్‌వీర్ సింగ్ ప్రధాన పాత్రలో ఆదిత్య ధర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద రికార్డులు సృష్టిస్తున్నప్పటికీ, ఒవైసీ మాత్రం దీనిని ఒక చెత్త సినిమాగా అభివర్ణించారు.
ఒక మీడియా సదస్సులో ఒవైసీ మాట్లాడుతూ.. 'ధురంధర్ 2' వంటి మూడు గంటల పనికిరాని సినిమాలను చూసే సమయం తనకు లేదని అన్నారు. ఈ చిత్రం పూర్తిగా హింసను ప్రేరేపించేలా ఉందంటూ ఆయన మండిపడ్డారు. అసలు అది ఒక సినిమానా? అందులో మూడు గంటల పాటు కేవలం బూతులు, హింస తప్ప మరేమీ లేదు' అని ఆయన కొట్టిపారేశారు. ఈ సినిమాలో ముస్లింలను చిత్రీకరించిన విధానంపై కూడా ఆయన అభ్యంతరం వ్యక్తం చేశారు.
ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులు ఈ సినిమాకు బ్రహ్మరథం పడుతున్నారని గుర్తు చేయగా.. ఆయన తనదైన శైలిలో హైదరాబాదీ యాసలో స్పందిస్తూ, ఇలాంటి విషయాలను తాను పట్టించుకోనని తేల్చి చెప్పారు.

# చెల్లి నిర్మాత...
## అన్న హీరోగా బరిలోకి

**వరుణ్‌తేజ్ కొత్త సినిమాకు పవన్ క్లాప్**

మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ హీరోగా, ఆయన సోదరి నిహారిక కొణిదెల నిర్మాణంలో తెరకెక్కుతున్న తాజా చిత్రం 'బరి' శనివారం ఘనంగా ప్రారంభమైంది. పింక్ ఎలిఫెంట్ పిక్చర్స్ పతాకంపై రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌కు యువ దర్శకుడు యదువంశీ దర్శకత్వం వహిస్తున్నారు. అట్టహాసంగా పూజా కార్యక్రమాలు నిర్వహించగా పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా హాజరై చిత్ర యూనిట్‌ను ఆశీర్వదించారు. ముహూర్తపు సన్నివేశానికి పవన్ కళ్యాణ్ స్వయంగా క్లాప్ కొట్టడం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా వరుణ్ తేజ్ భావోద్వేగానికి లోనవుతూ, తన బిజీ షెడ్యూల్ మధ్య కూడా పవన్ కళ్యాణ్ హాజరై ఆశీర్వదించడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని తెలిపారు. మెగా ఫ్యామిలీ మొత్తం ఒకే వేదికపై కనిపించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. స్పోర్ట్స్ డ్రామాలు, వాస్తవిక కథలు అంటే మలయాళ సినిమాల వైపు చూస్తారనే అభిప్రాయం ఉందని, తెలుగు చిత్ర పరిశ్రమలో కూడా గొప్ప కంటెంట్ ఉందని, మన సంస్కృతి, మన విలువలను ప్రతిబింబించేలా సినిమాలు తెరకెక్కించగల సామర్థ్యం తమకుందని దర్శకుడు యదువంశీ స్పష్టం చేశారు. గతంలో కొత్త కాన్సెప్ట్‌లతో తెలుగు సినిమాలు సక్సెస్ సాధించిన ఉదాహరణలు ఉన్నాయని గుర్తుచేస్తూ, 'బరి'తో ప్రేక్షకులను కొత్త అనుభూతి కలిగించే ప్రయత్నం చేస్తున్నట్లు చెప్పారు. 'కమిటీ కుర్రోళ్లు' చిత్రంతో గుర్తింపు పొందిన యదు వంశీ, మొదటి సినిమాతోనే మంచి పేరు తెచ్చుకున్నారు. ఇప్పుడు వరుణ్ తేజ్‌తో కలిసి రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా 'బరి'ని రూపొందిస్తున్నారు. ఈ సినిమాలో వరుణ్ తేజ్ వాలీబాల్ ప్లేయర్ పాత్రలో కనిపించనుండటం విశేషం. సంక్రాంతి 2027 కానుకగా ఈ చిత్రాన్ని విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.

# రిషబ్‌శెట్టి సంచలన నిర్ణయం

**హోంబలే ఫిల్మ్స్ సహా పలువురి సోషల్ మీడియా అన్‌ఫాలో**



దక్షిణాది సినీ పరిశ్రమలో సోషల్ మీడియా ప్రభావం ఎలా ఉంటుందో మరోసారి రుజువైంది. రిషబ్ శెట్టి చేసిన పని ఇప్పుడు టాలీవుడ్, సాండల్‌వుడ్ ఇండస్ట్రీల్లో హాట్ టాపిక్‌గా మారింది. తనకు బ్రేక్ ఇచ్చిన నిర్మాణ సంస్థతో పాటు అత్యంత సన్నిహితులను కూడా సోషల్ మీడియాలో అన్‌ఫాలో చేయడం సంచలనంగా మారింది. ప్రత్యేకంగా 'కేజీఎఫ్', 'సలార్', 'కాంతార' వంటి భారీ చిత్రాలను నిర్మించిన హోంబలే ఫిల్మ్స్ అధికారిక ఖాతాను రిషబ్ శెట్టి అన్‌ఫాలో చేయడం అందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. అయితే ఆ సంస్థ అధినేత విజయ్ కిరగందూర్ వ్యక్తిగత ఖాతాను మాత్రం ఇంకా ఫాలో అవుతుండటం గమనార్హం. దీంతో సమస్య సంస్థతోనా? లేక నిర్వహణతోనా? అనే సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇది మాత్రమే కాదు, కన్నడ ఇండస్ట్రీలో తనకు అత్యంత సన్నిహితుడైన రాజ్ బి. శెట్టిను కూడా రిషబ్ అన్‌ఫాలో చేయడం మరింత చర్చనీయాంశమైంది. వీరిద్దరూ కలిసి ఎదిగిన స్నేహితులు కావడంతో ఈ పరిణామం ఇండస్ట్రీ వర్గాలను ఆశ్చర్యపరుస్తోంది. అదేవిధంగా 'కాంతార' చిత్రంలో నటించిన రుక్మిణి వసంత్‌ను కూడా అన్‌ఫాలో చేయడం ఊహాగానాలకు తావిస్తోంది. ఈ పరిణామాల నేపథ్యంలో నెటిజన్లు వివిధ కోణాల్లో చర్చిస్తున్నారు. ఇది నిజంగానే వ్యక్తిగత విభేదాల ఫలితమా? లేక కొత్త సినిమా ప్రమోషన్ కోసం వేసిన స్ట్రాటజీనా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఇదిలా ఉంటే, రిషబ్ శెట్టి కెరీర్ ప్రస్తుతం పీక్స్‌లో ఉంది. కాంతార సినిమాతో జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ఆయన, ఇప్పుడు వరుస భారీ ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ముఖ్యంగా జై హనుమాన్ చిత్రంలో హనుమంతుడి పాత్రలో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. అలాగే ఛత్రపతి శివాజీ మహారాజ్ బయోపిక్‌లో నటించేందుకు సిద్ధమవుతున్నారు. ఇలాంటి సక్సెస్ సమయంలో టీమ్ సభ్యులను సోషల్ మీడియా నుంచి దూరం పెట్టడం వెనుక అసలు కారణం ఏమిటనేది ఇప్పటికీ మిస్టరీగానే ఉంది. రిషబ్ శెట్టి ఈ అంశంపై స్పందించే వరకు ఈ సస్పెన్స్ కొనసాగడం ఖాయం.



# కొత్త సినిమా కోసం మారుతి కసరత్తు



రాజా సాబ్ సినిమాతో ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయిన దర్శకుడు మారుతి సైలెంట్ అయ్యారు. ఈ నేపథ్యంలో కొంతకాలంగా సైలెంట్‌గా ఉన్న మారుతి తాజాగా తన తదుపరి ప్రాజెక్ట్‌పై అప్డేట్ ఇచ్చాడు. తన కొత్త సినిమా స్క్రిప్ట్ ప్రస్తుతం చివరి దశలో ఉందని, ఈ ప్రాజెక్ట్‌కు శ్రీరాముడి ఆశీస్సులు ఉన్నాయని ఆయన పేర్కొన్నాడు. ఇదిలా ఉండగా, మారుతి తదుపరి సినిమాకు 'హ్యాపీ పొంగల్' అనే టైటిల్ పరిశీలనలో ఉన్నట్లు సమాచారం. ఈ చిత్రాన్ని ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా, తనకు సొంతమైన కామెడీ శైలిలో తెరకెక్కించనున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ సినిమాలో మెగా హీరో వైష్ణవ్ తేజ్ హీరోగా నటించే అవకాశాలు ఉన్నాయని సినీ వర్గాలు చెబుతున్నాయి. ఇప్పటివరకు అధికారిక ప్రకటన రానప్పటికీ, ఈ కాంబినేషన్‌పై ఇప్పటికే ఆసక్తి నెలకొంది. 'రాజాసాబ్' ఫలితం తర్వాత మారుతి మరింత జాగ్రత్తగా స్క్రిప్ట్‌పై పని చేస్తున్నట్లు కనిపిస్తోంది. తన తదుపరి సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్‌లోకి రావాలని ఈ దర్శకుడు భావిస్తున్నట్లు తెలుస్తోంది. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై పూర్తి వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది.

# ఇప్పట్లో ఆ ఆలోచన లేదన్న సాయి పల్లవి..!

లేడీ పవర్ స్టార్ అంటూ అభిమానులు ముద్దుగా పిలుచుకునే సాయి పల్లవి మరోసారి వార్తల్లో నిలిచింది. సాధారణంగా హీరోయిన్ అనగానే స్కిన్ షో, గ్లామర్ పాత్రలు గుర్తుకు వస్తాయి. కానీ సాయి పల్లవి కెరీర్ ఆరంభించినప్పటి నుంచి ఇప్పటి వరకు స్కిన్ షో కి దూరంగా ఉంటూ వచ్చింది. గ్లామర్ పాత్రలు చేయకుండా చాలా క్లీన్‌గా కెరీర్‌ను కొనసాగిస్తూ వస్తోంది. ప్రస్తుత కాలంలో ఇలాంటి హీరోయిన్స్ చాలా అరుదుగా ఉంటారు. ముఖ్యంగా సాయి పల్లవి వంటి హీరోయిన్ మరెవ్వరూ లేరు అనేది ఆమె అభిమానుల మాట. ఇంత క్లీన్ ఇమేజ్ ఉంది కనుకే ఈమెకు రామాయణంలో సీత పాత్రలో నటించే అవకాశం దక్కింది అనేది చాలా మంది మాట. ఆ విషయం పక్కన పెడితే సాయి పల్లవి పెళ్లి గురించి ఇటీవల ప్రముఖంగా చర్చ జరుగుతోంది. ఆమె త్వరలోనే పెళ్లి పీటలు ఎక్కేందుకు రెడీ అవుతోందంటూ వచ్చిన వార్తలు ఆమె ఫ్యాన్స్‌లో చర్చనీయాంశం అయ్యాయి. తాజాగా సాయి పల్లవి పెళ్లి వార్తలపై క్లారిటీ ఇచ్చింది. ఎళ్లి వార్తలపై సాయి పల్లవి క్లారిటీ... సాయి పల్లవి పెళ్లి గురించి పదే పదే



వార్తలు రావడానికి ప్రధాన కారణం ఆమె చెల్లి ఇప్పటికే పెళ్లి చేసుకుంది. సాయి పల్లవి చెల్లి పెళ్లి అయింది, కానీ ఇప్పటివరకు సాయి పల్లవి పెళ్లి కాలేదు, అందుకే ఆమె కుటుంబ సభ్యులు పెళ్లి విషయమై ఒత్తిడి చేస్తున్నారని, అందుకే పెళ్లికి సిద్ధం అయిందనే వార్తలు వచ్చాయి. వ్యాపారవేత్త తో పెళ్లికి ఏర్పాట్లు అంటూ కూడా పుకార్లు షికార్లు చేశాయి. దాంతో సాయి పల్లవి సన్నిహితులు అవన్నీ ఒట్టి పుకార్లే అంటూ క్లారిటీ ఇచ్చే ప్రయత్నం చేశారు. అయినా కూడా సాయి పల్లవి పెళ్లి విషయంలో పుకార్లు ఆగడం లేదు. ఎట్టకేలకు ఆమె నుంచి స్పందన రావడంతో మీడియాలో వార్తలకు చెక్ పడ్డట్లు అయింది. తాజాగా సాయి పల్లవి ఒక కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడుతూ తాను పెళ్లి చేసుకోబోతున్నట్లు వస్తున్న వార్తల్లో నిజం లేదని క్లారిటీ ఇచ్చింది. అంతే కాకుండా అవన్నీ వట్టి పుకార్లే అని చెప్పుకొచ్చింది.

**ఆ హీరోతో సిస్టర్ రోల్‌పై సమస్య లేదు..**

# మదర్‌గా మాత్రం చేయను

రాశి ఒకప్పుడు టాలీవుడ్‌ను తన అందం, అభినయంతో ఏలిన సీనియర్ నటి రాశి, రెబల్ స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. ఒకప్పుడు టాలీవుడ్‌ను తన అందం, అభినయంతో ఏలిన సీనియర్ నటి రాశి, రెబల్ స్టార్ ప్రభాస్ గురించి చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఫిల్మ్ నగర్‌లో చర్చనీయాంశంగా మారాయి. ప్రభాస్ పక్కన నటించాలనే కోరిక ఉన్నప్పటికీ, ఆయనకు తల్లిగా మాత్రం నటించనని ఆమె తెగేసి చెప్పారు. ఈ విషయంలో సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై ఆమె స్పందిస్తూ, అక్క లేదా చెల్లి పాత్రలు చేయడానికి తనకు ఎలాంటి అభ్యంతరం లేదని, కానీ 'అమ్మ' అని పిలిపించుకునే పాత్రలకు మాత్రం తాను సిద్ధంగా లేనని క్లారిటీ ఇచ్చారు. ఆ వివరాలు చూద్దాం ..
కానీ అమ్మగా చేయను: నటి రాశి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ప్రభాస్‌పై తనకున్న అభిమానాన్ని చాటుకున్నారు. ప్రభాస్ మొదటి సినిమా 'ఈశ్వర్' ట్రైలర్ చూసినప్పుడే ఆయన పెద్ద స్టార్ అవుతారని తన సోదరుడితో చెప్పానన్నారు. అయితే, ప్రభాస్ సరసన నటించే అవకాశం వస్తే తల్లి పాత్రను మాత్రం ఒప్పుకోనని ఆమె స్పష్టం చేశారు. ఇక దానికి కారణం వారిద్దరి వయస్సు దాదాపు దగ్గరగా ఉండటమేనని ఆమె అభిప్రాయపడ్డారు. "ప్రభాస్ నన్ను అమ్మా అని పిలవడం నేను తట్టుకోలేను, అందుకే అలాంటి పాత్రలు వస్తే సున్నితంగా తిరస్కరిస్తాను" అని రాశి చెప్పుకొచ్చారు.




Udayam :- printed.Editor ,Pblished and owendBy M.chandrasekher.plat no12journalistcolany.near
B.t.r.Nagar.vartha office Back said k.g.Road.kurnool.andrapradesh.pin518001.Printed At Uttejitha printers.Kurnool.Ap cell.9000313849. RNI Aptel2015/62159.